అమృతాంజనివారి
వ్రణామరమంధు
Amrutanjan
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

DIR. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER
FILE COPY

అమృతాంజనము
కాన్సరు వ్యాధుమా

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 259 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 22-12-1958 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

అభివృద్ధికి ప్రజలు సహకరించకపోతే ప్రజాస్వామ్యానికే ప్రమాదం

'కేంద్రమంత్రివర్గంలో విభేదాలు లేవు'

వదంతులను ఖండిస్తూ ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 20: కేంద్రమంత్రివర్గంలో కొన్ని ప్రధాన విషయాలపై విభేదాలున్నట్లు కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలను ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు ఖండించారు.

పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ, తమ మంత్రివర్గంలో విభేదాలున్నట్లు ప్రచురించడం కేవలం ప్రచారానికి సంబంధించినదే కనక వస్తాయన్నారు. "కొన్ని ముఖ్యవిషయాలపై మాలో విభేదమున్నట్లు ఈ పత్రికలు పేర్కొన్నాయి. కాని యింతకు పూర్వం కన్నా ప్రస్తుతమైనా విభిన్నాభిప్రాయమైనా ఉన్నట్లు నాకు తెలియదు" అన్నారు.

ఐతే, మంత్రివర్గంలోనివారంతా మాటికి మారుపాట్లు ఒకే అభిప్రాయంతో వున్నట్లు తాము ఖచ్చితంగా చెప్పడం లేదనీ, కాని విభేదాలు మాత్రం లేవనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

కాంగ్రెస్ వ్యవస్థను ప్రస్తావించి, సంస్థ కొన్ని కష్టాలను ఎదుర్కొంటోందనీ, అయితే అందుకు తాము భయపడడం లేదనీ అన్నారు. స్వాతంత్ర్యానికి ముందు కన్నా విభేదాలన్నీ వ్యక్తపరచడం పిలుపుతో వస్తుసిపోయేవనీ, కాని ఇప్పుడు పరిస్థితి వేరనీ చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున, ప్రజలకు సంస్థదూరమయ్యే అవకాశం వున్నదనీ, ఈ ప్రమాదాన్ని నివారించాలనీ హెచ్చరించారు. కాంగ్రెస్ వాదులు స్వయంగా ఆలోచించి వ్యవహరించినట్లయితే సంస్థకు భవిష్యత్తు ఉంటుందన్నారు.

ఢిల్లీలో అంతర్జాతీయ ద్రవ్య నిధి సమావేశం జరుగుతూండగా, బ్రిటన్, అమెరికాలలోని కొన్ని పత్రికలు మన ప్రణాళికను గురించి కొంత విమర్శించాయన్నారు. తమ ప్రభుత్వాలు అధికారులు యిస్తున్నందున భారతదేశం అనుసరించిన పలనిన విధానాన్ని గురించి తమకు చెప్పేహక్కు వున్నదని యీ పత్రికలు పేర్కొన్నాయి. భారతదేశం పెద్ద ప్రణాళికలను అమలు చేయరాదని వీరు చెప్పారనీ, తృతీయ ప్రణాళికను అమలు చేయడానికి ముందు భారతదేశం కొంత విశ్రాంతి తీసుకోవాలని మన దేశములో కూడా కొంతమంది అంటున్నారనీ శ్రీ నెహ్రూ తెలిపారు. కాని పై ఉభయవర్గాల చేసిన సూచనలు దేశానికి అరిష్టదాయకమనీ, వారు చెప్పినట్లు చేయడం ఆత్మహత్య చేసికొనడమేనని ప్రధాన మంత్రి అన్నారు. అభివృద్ధి పథకాలను అధికోత్సాహంతో అమలు చేసికోవాలనీ, తృతీయ ప్రణాళికకూడ పెద్దదిగానే ఉంటుందనీ ఆయన చెప్పారు. వీరు సూచించిన "స్వేచ్ఛా మార్కెట్ ఆర్థికరంగం" బలహీనపరంతుడు మరీ ధనికుడు కావడం, పేదవాడు మరింత పేదవాడుకావడం జరుగుతుందనీ, సోషలిస్టు సమాజవ్యవస్థ అత్యవసరమవుతుందనీ అన్నారు.

ధాన్యాల వ్యాపారం: పాశ్చాత్యుల హస్తం

ఆహారపదార్థాల టోకు వ్యాపారాన్ని జాతీయం చేయాలన్న నిర్ణయాన్ని కొన్ని పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులు హర్షించారనీ, ఆలస్యమైనా భారతప్రభుత్వం సరియైన నిర్ణయం చేసిందని విరజాన్నారనీ ప్రధాన మంత్రి తెలిపారు.

తృతీయ ప్రణాళికనుగురించి తగిన శ్రద్ధవహించాలనీ, దీనికి సంబంధించి ప్రణాళిక సంఘం తయారుచేసే పుస్తకాలను, ఇతర వివరాలను అందజేసే ఏర్పాటుచేస్తానని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

కుటుంబ నియంత్రణ: పార్టీ సూచన

కుటుంబ నియంత్రణను పరుర్తిస్తూ శ్రీ నెహ్రూ మాట్లాడిన అంతరం, కుటుంబ నియంత్రణ విధానాన్ని ప్రచారం చేయడంలో ప్రభుత్వం తమ బాధ్యతలను తీవ్రతరం చేయాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ తీర్మానించింది. ఇందుకు వీలుగా ఉచిత శస్త్రచికిత్సా పొకర్యాలను ఆసుపత్రులలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. దేశంలో ప్రస్తుతం సాలీనా ఏకైనుండి అరవై లక్షల మరణాలు జరుగుతూండగా అధికం కావాలనీ, ఇందువల్ల జాతీయ ఆర్థికరంగం దెబ్బతింటుందనీ ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ తీర్మానాన్ని శ్రీ మహావీర్ త్యాగి ప్రతిపాదించారు.

వైద్యకళాశాలలో కుటుంబ నియంత్రణను గూర్చి కూడా బోధించాలని ఒక సభ్యుడు సూచించాడు.

స్టాంపు డ్యూటీల చట్టం

తెలంగాణాకు వర్తింపు: ఎగువసభ ఆమోదం

హైదరాబాదు, డిసెంబరు 20: స్టాంపు బిల్లును (ఆంధ్ర ప్రదేశ్ సవరింపు) ఎగువ సభ నేడు ఆమోదించింది. శ్రీ కళాప్రభాకర్ రావు మాట్లాడుతూ స్టాంపుల ప్రస్తుత బిల్లు సమగ్ర దళాంతర పద్ధతికి మార్చి స్టాంపు చట్టాన్ని తెలంగాణాకు కూడా వర్తింప జేయడమే ఈ బిల్లు ఆశయమన్నారు. హైదరాబాదు స్టాంపు చట్టం రద్దయి పోతుందన్నారు. ఈ మార్పు డిపంచ ప్రభుత్వానికి రుసుములు లాభం కలుగుతుందన్నారు.

శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ రు 500 అంతకు లోపు వాటికి ఆంధ్ర స్టాంపు డ్యూటీలు ఆమోదిస్తే తెలంగాణాలో క్రింద వర్గాలకు ఎక్కువ మేలించాల్సి వస్తుందన్నారు. రు 500 మించిన వాటికి తెలంగాణా స్టాంపు డ్యూటీలను ఆమోదిస్తే ఆంధ్రలో వాటికి తగ్గించినట్లవుతుందన్నారు పేదలపై భారం ఎక్కువేసి ధనికులపై భారం తగ్గించడమే ప్రభుత్వ విధానం అని కన్పిస్తోందన్నారు.

మంత్రి సమాధానమిస్తూ ఇది కేంద్ర చట్టం గనుక అవిభజనగా ఆమోదించవచ్చు నన్నారు. సవరణలు వీగిపోయాయి.

తరువాత కాసేపట్లో సభ్యులు బిల్లును (మరో తోట సభ్యత్వం రాగానే ఇక్కడ సభ్యత్వం రద్దుచేసేందుకు అవకాశమిచ్చే బిల్లు.) చర్చ లేకుండానే ఆమోదించారు.

శ్రీ పంత్ హెచ్చరిక

ప్రణాళికలను విమర్శించక అమలుకు తోడ్పడాలని విజ్ఞప్తి

బెంగుళూరు, డిసెంబరు 21: "మానవశక్తిని, ధనాన్ని, సామగ్రిని సాధ్యమైనంత ప్రయోజనకరంగా వాడుకోవాలి. వ్యవసాయానికీ, పరిశ్రమలకూ, భారీపరిశ్రమలకూ, లఘు పరిశ్రమలకూ, గ్రామీణ పరిశ్రమలకూ, కుటీరపరిశ్రమలకూ, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలలో సమతూకం కుదరాలి. ఉత్పత్తి సరిగా సమంగా పంపకం అయ్యేటట్లు చూడాలి" అని పంచవర్ష ప్రణాళిక గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ గోవింద వల్లభ్ పంత్ వివరించారు.

భారతదేశం అభివృద్ధి కార్యక్రమ నిర్వహణలో జాలప్రయోగం చేయలేదనీ, ప్రజాస్వామిక పద్ధతులే అనుకూలమయినవనీ, ఈ రీత్యా ఉత్పత్తి నీ జీవన ప్రమాణాలనూ పెంచలేకపోతే ఆర్థికవ్యవస్థ పూర్తిగా పతనమైపోయే ప్రమాదం ఉన్నదనీ శ్రీ పంత్ హెచ్చరించారు.

ఉత్పత్తి పెరగకపోతే ఏ అవసరాలూ తీరక, దేశం వెనకపడిపోయి, కొత్తకొత్తలా అసంతృప్తి పెరగవలసివస్తుందంటూ శ్రీ పంత్ ఇలా అన్నారు: పాలకులేతలలో ప్రజాస్వామ్య వ్యవస్థ మరిపోయింది. మనం ఆధ్యాత్మికంగా ఆర్థికంగా అభివృద్ధిపొందడానికి పూనుకున్నాము. ప్రజాస్వామ్యాన్ని ఆచరించి పథకాలు అమలు చేసుకుంటున్నాము. చాలా విషమపరిస్థితిలో ఉన్నాము. ప్రణాళిక అనేక్యాన్ని అవగాహన చేసుకోకపోతే ఘోరంగా తప్పు చేసినవారమవుతాము. ప్రజాస్వామ్యమూ, సమసమాజ సమసమాజ సురక్షితంగా ఉండాలంటే ప్రణాళికలు తప్పనిసరి. మనం కష్టపడితే మన పిలలు బాగా సుఖపడగలుగుతారు. అభివృద్ధికల ఆధారాలను వినియోగించుకోవడానికి తగ్గ ఉత్పత్తిని చేయడం ప్రస్తుతం అవసరం. అంతేగానీ ప్రణాళిక పెదవాచిన్నదా అదే వాదంతూలాన ప్రయోజనం లేదు. తెలివి తేటలతో ప్రణాళిక అమలుకు ప్రజలు తోడ్పడాలి. లేకపోతే కలగబోయే అవస్థలు భరింపవలసివస్తుంది. ఇలా అన్నారు.

ఈజిప్టు, ఇజ్రేల్ విమాన యుద్ధం

కైరో విమానం కాల్చివేత

కైరోవలెం, డిసెంబరు 20: ఈజిప్టు, ఇజ్రేల్ సరిహద్దుల్లో నెగేవ్ ప్రాంతంపై 32 వేల అడుగులఎత్తున్న జరిగిన విమానయుద్ధంలో ఒక ఈజిప్టు విమానాన్ని ఇజ్రేలు కాల్చివేసిందని సైనికప్రతినిధి చెప్పారు.

ఈ కాలిపోయిన విమానం ఈజిప్టు ప్రాంతంపై పడుతుండగా కనిపించిందనికూడా ఆయన తెలిపారు.

విద్యార్థి దశలో రాజాజీ అల్లరి

బెంగుళూరు, డిసెంబరు 20: ఇప్పటి రాజాజీ వేరు. విద్యార్థిదశలో రాజాజీ వేరు. కళాశాలలో చదువుతున్నరోజుల్లో కాస్త్యత రకంగా అయినా చూపకుండా అల్లరిచేస్తూ ఉండేవాడినని, చేయకూడని పని ఒక్కటికూడా చేసేవాడినికానని శ్రీ సి. రాజగోపాలాచారి చెప్పారు.

రాజాజీ 19వ శతాబ్దం ఆఖరిదశాబ్దంలో ఇక్కడి సెంట్రల్ కళాశాలలో ఆరుసంవత్సరాలపాటు విద్యార్థిగా ఉన్నారు. ఆ కళాశాల శతవార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ రాజాజీ ఇలా అన్నారు: "శత వార్షికోత్సవాలకు అధ్యక్షత వహించడానికి మీరు కోరికోరి కళాశాల విద్యార్థులందరిలోకూ చెడ్డవాడిని ఎన్నుకొన్నారు.

"విద్యార్థిదశలో నా ప్రవర్తన సరిచిదవిధాలా ఏమీ ఇప్పుడు తలపెటను. లేకపోతే తగిన విద్యార్థులు వస్తున్న అనుకరించడానికి ప్రయత్నించవచ్చు."

దైనందిన 'పరిపాలనలో పార్టీ నాయకుల జోక్యం పోవాలి'

పాకిస్తాన్‌నుండి పాఠం నేర్చుకోవలసివున్నదని రాజాజీ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 20: పార్టీనాయకుల, వారి అనుయాయుల జోక్యంనుండి పరిపాలన విముక్తిపొందాలనీ, ఒకే పార్టీ చిరకాలంగా అధికారంలో ఉన్నందువల్ల కలిగిన అపోహలను నిర్మూలించాలనీ శ్రీ రాజగోపాలాచారి హెచ్చరించారు.

ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం తగ్గింపు

పార్లమెంటు సలహా సంఘం చర్య

న్యూఢిల్లీ, డిసెంబరు 20: నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖకు సంబంధించిన పార్లమెంటు సలహా సంఘం ఇక్కడ సమావేశమై ప్రాజెక్టుల నిర్మాణవ్యయం తగ్గించడంగురించి, నీటి పారుదల సౌకర్యాల వినియోగంగురించి చర్చలు జరిపింది. ఈ సమావేశానికి నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖమంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం అధ్యక్షత వహించారు.

ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో అధికారవ్యవస్థను నిర్మాణ పద్ధతులను అభివృద్ధి పరచడం ద్వారా ఖర్చు తగ్గిందని మంత్రి సూచించారు. నిర్మాణ దశలోకూడా సక్రమమైన విధంగా కార్యక్రమం రూపొందించడం మూలంగాను, క్రమబద్ధంగా పరిశోధన సాగించడం మూలంగాను, పైపుల్యాంతో కార్యక్రమాన్ని అమలుపరచడంవల్లను చాలా ఖర్చు తగ్గిందని సూచించారు.

పార్లమెంటు సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ మిగులు యంత్రాలను ఒక ప్రాజెక్టునుంచి మరొక ప్రాజెక్టుకు తరలించే విషయంలో కేంద్రనీటిపారుదలవిద్యుచ్ఛక్తిసంఘం సక్రమమైనపద్ధతి రూపొందించినట్లు ఆ శాఖ ఉపమంత్రి చెప్పారు.

ప్రాజెక్టులు నిర్మించడం మూలంగా ఏర్పడిన నీటిపారుదల సౌకర్యాలను ఇతోధికంగా వినియోగించడానికి ప్రభుత్వం జరిపిన చర్యలనుకూడా వివరించారు.

ఈ సందర్భంలో ప్రభుత్వం నియమించిన ఇద్దరు ప్రత్యేకాధికారులు బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, కాశ్మీరు, మైసూరు, సౌరాష్ట్ర, కేరళ, మద్రాసురాష్ట్రాలను దర్శించి ప్రభుత్వానికి శాస్త్రీయ నివేదిక సమర్పించారు.

ఒక క్యూసెక్ వరకు నీరు సరఫరాచేసే పంటకాలవల నిర్మాణానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించాలని వారు సూచించారు.

ఈ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

పార్టీ శ్రేయస్సు ప్రధానంగా పరిపాలన చేయరాదనీ, ఇది మనకు పాకిస్తాన్ చేసిన హెచ్చరిక అని ఆయన అన్నారు.

"భారత విదేశాంగ వ్యవహారాలు" అనే అంశంపై కార్యక్రమంలో "ఆయాజ్: భారతదేశం" అనే శీర్షికతో ప్రాచీన వ్యాసంలో శ్రీ రాజగోపాలాచారి ఈ విషయాలు పేర్కొన్నారు.

"ప్రభుత్వపరిపాలన సర్వ విధాల ఉత్తమమైనదిగా ఉండాలి. పార్టీ ఓటర్లు, ప్రజల ఆమోదంపై ఆధారపడి, పరిపాలన సాగించాలి. అత్యవసరమయిన లక్ష్యం ఒకటున్నా, మంచి న్యాయమైన పరిపాలనపై స్థిరత్వం ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వ నిర్వహణలో ప్రజలంతా పాలు పంచుకోవాలి. ప్రజాస్వామ్యం సార్థకమయ్యేది అప్పుడే. విదేశాలలో మంచిపేరు కావాలంటే మన పెద్ద అట్టహాసంగాను, పటాటోపంగాను ఉండాలి; కాని అప్పుడు దేశంలో గౌరవం ఉండదు. ఈ పరిస్థితి పాకిస్తాన్‌లో కలిగింది; అలాగే మేం భారతదేశంలోకూడా కనిపిస్తోంది." అని చెప్పారు.

భారతదేశం పాకిస్తాన్ పరిణామాలను ప్రస్తావించి, పాకిస్తాన్‌కు అమెరికా సహాయంవల్ల మన పై మరింత బరువు పడుతోందనీ, రక్షణ పరికరాలకు సంబంధించి మన ఇతర దేశాలపై అధికంగా ఆధారపడడంవల్ల దెబ్బతింటుమనీ అన్నారు.

పాకిస్తాన్‌లోనివారిణామాలకు భయం చెంద నవసరంలేదనీ, కాని వాటిని హెచ్చరికగా తీసికొని వ్యవహరించాలనీ కోరారు.

అయితే పాకిస్తాన్‌లోని సంఘటనలు మనదేశంలో రావడానికి అక్కడి పరిస్థితులే ఇక్కడ ఉండనక్కర లేదనీ, ప్రభుత్వంపట్ల విశ్వాసభావం, ఏ విధంగానైనా—అవసరమైతే ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమైనా చెప్పి—మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసికోవాలనే భావాలవల్లకూడా అనే భయాలు కలుగకపోవచ్చునని పేర్కొన్నారు.

పాకిస్తాన్‌లోని పరిణామాలకు అమెరికాగాని, బ్రిటన్‌గాని, కామన్వెల్త్‌గాని ఆందోళనచెందనక్కరలేదనీ, ఈ విషయాన్ని మనం గుర్తించాలనీ తెలిపారు. పాకిస్తాన్ మిత్రులైన అగ్రరాజ్యాల నుండి ఆర్థికసహాయం పొందడంవల్ల మన ఉపద్రవ పరిస్థితిలో చిక్కుకోవలసి వస్తుందని పేర్కొన్నారు.

మద్రాసుకు శ్రీ పంత్ రాక

మద్రాసు, డిసెంబరు 21: కేంద్ర ప్రభుత్వ దేశీయాంగమంత్రి శ్రీ గోవింద వల్లభపంత్ నేడు దయం ప్రత్యేక విమానంలో బెంగుళూరునుంచి ఇక్కడికి వచ్చారు.

ఎగువసభ నాయకుడుగా రంగారెడ్డి నియామకం

హైదరాబాదు, డిసెంబరు 20: ఎగువసభ నాయకుడుగా ఆంతరంగిక శాఖామంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిని నియమిస్తూ గవర్నరు జారీ చేసిన ఉత్తర్వును ఎగువసభలో నేడు అన్యతులు చదివారు.

కేంద్ర ఉద్యోగాలకు రాష్ట్రఉద్యోగులప్రమోషన్

పంత్ సూచన

బెంగుళూరు, డిసెంబరు 20: రాష్ట్రాల్లో పనిచేస్తున్న వారిని, కేంద్ర ఉద్యోగాలకు పంపవచ్చునని, అక్కడ యింతా పై ఉద్యోగాలకు వెళ్లే అవకాశంగూడా వారికి ఉంటుందనీ, తాను అప్పుడప్పుడు భావిస్తుంటానని దేశీయాంగమంత్రి పండిత గోవిందవల్లభపంత్ తెలిపారు.

అయితే ఈ విషయమైన కాలాఖండిగా తానేమీ చెప్పలేనంటూ, దీని పన్నిం చినీ పరిశీలించవలసి ఉన్నదని మంత్రి తెలిపారు.

ప్రభుత్వోద్యోగులు, తాను నిర్వహిస్తున్న పనిని సాంఘికమయినదిగా భావించి, సర్వసమస్యలను విశాల దృక్పథంతో దర్శించాలని మైసూరు ప్రభుత్వ సచివాలయ క్లబ్బు దినోత్సవాలలో ప్రసంగిస్తూ పండిత పంత్ కోరారు.

ఉద్యోగులు సూర్యోదయానికు, సూర్యాస్తమయానికు వ్యవహరించ రాదన్నారు. వీరు తమ సమస్యలను పరిశీలించిన దృక్కోణంలో గనుక చూచినట్లయితే తాము ఇంకా ఎక్కువ కార్యక్షమతతో పనిచేయవలసి ఉన్నదన్న విషయాన్ని గ్రహిస్తారని గూడా వీరు స్పష్టంచేశారు.

దేశాభివృద్ధికి అనుగుణంగా కృషి జరుగుతున్న ఈ చరిత్రాత్మక ఘట్టంలో సమభారత నిర్మాణానికి సహకరించడం అదృష్టమనే విషయాన్ని గుర్తెరిగి తమ పనిలో ఎంతో ఉల్లాసాన్ని గుర్తెరగాలని దేశీయాంగమంత్రి విశదీకరించారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల శాఖల స్కేళ్లలోని అంతరాన్ని ప్రస్తావించి, రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలు స్వతంత్రశాఖాధికారం గలవనీ, అయినప్పటికీ రాష్ట్ర ఉద్యోగులలో పదోన్నతి సంబంధి పంతొమ్మిదిన్ని తాము కోరుతున్నామనీ, కాబట్టి, తమకు సంబంధించిన శాఖలు లేకపోయినప్పటికీ, రాష్ట్ర ఉద్యోగులకు, ఆరు రూపాయలలో 12 రూపాయలలో యిస్తవటం జరుగుతున్నదనీ కేంద్రమంత్రి తెలియజేశారు.

కేంద్ర ఉద్యోగుల సేవల నిర్వాహక సంఘం నియామకాన్ని విరిద్ధపరిచి తెచ్చిన యీ సంఘం అనేక సమస్యలను పరిశీలిస్తున్నదనీ, వారి ప్రతిపాదనలు, సిఫార్సులతోసం కేంద్రంకనిపెట్టుకొని ఉన్నదనీ వివరించారు.

బొంబాయి రేవులో నౌకలు ఢీకొన్న ప్రమాదం

బొంబాయి, డిసెంబరు 20: రెండు నూనె రవాణా నౌకలు నేటి ఉదయం బొంబాయి రేవులో ఢీకొన్నవి. రెండు నౌకలుకూడా చాలాదెబ్బతిన్నవి. వాటిలో ఒకటి పనామాలో రిజిస్టరు అయిన నౌక 'సాన్సాక్ కలకతా' రెండవది నార్వే నౌక 'ఎల్నెఫ్ బెల్'.

నార్వే నౌక అధికారులలో ఒకరు గాయపడారు. ఆయనను ఆస్పత్రిలో చేర్చారు. ఆ నౌకలోని కిరోసిన్ నూనె తగులబడలేదని తెలుస్తున్నది.

జోగుకోసం అడవులు దహించకుండా నిషేధం

సొంతభూమిలో కట్టెకాల్చాలన్నా అనుమతి

హైదరాబాదు, డిసెంబరు 20: అవసర నిమిత్తపు కేంద్రాలు (ఆంధ్రప్రదేశ్ పరింపు, సవరణ) బిల్లును ఎగువసభ నేడు ఆమోదించారు.

మంత్రి శ్రీ కె.వి.నరసింగరావుమాట్లాడుతూ 1956 చట్టం గడువుపెట్టేనాటి (ప్రారంభంలో పూర్తవుతుందనీ, దానిని రెండేండ్లు పొడిగించటానికి ఈ బిల్లు ఉద్దేశించామనీ తెలంగాణాకు కూడా ఇది వర్తిస్తుందనీ అన్నారు. జోగు కోసం అడవులను కాల్చటాన్ని ఈ బిల్లు నిరోధిస్తుందనీ, స్వంత భూములలో కాల్చడానికి కూడా ఇక అనుమతులు

(3 వ పుట చూడుడు)

దరఖాస్తులు కోరబడుచున్నవి

డైరక్టర్ జనరల్ సివిల్ ఏవియేషన్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారి ఉత్తర్వులమేరకు మేము 1959 జనవరి 21 తేదీనుండి (భారంభింపబోవు A.M.E. (ఏరోనాటికల్ మెయింటెనెన్సు ఇంజనీరింగ్) శిక్షణ కోర్సులో 30 మంది విద్యార్థులను చేర్చుకోనబడును. కనీస విద్యాయోగ్యత: ఇంటర్మీడియెట్ సైన్సు.

మా సూపర్ ఏరో మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సు (డిప్లొమా) 2 సంవత్సరాల కోర్సు ఆదివారము (ప్రారంభింపబడును. ఇందులో 50 మంది విద్యార్థులు చేర్చుకొనబడుదురు. కనీస విద్యాయోగ్యతలు హైస్కూలు/కేంద్రిడ్డి ఫౌండేషన్ కోర్సు ఇంటర్మీడియేటు కోర్సు పూర్తిచేసియుండవలెను.

శిక్షణ సంవత్సరం పోవిరీ, ఫీస్ పెట్టీస్, దరఖాస్తు ఫారములు కావలసినవారు. 3 ఎం. పి. ద్వారా పంపి పొందవచ్చును.

ప్రిన్సిపాల్,
పదరస కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ.
(భారతప్రభుత్వము గుర్తించినది) పెరుమనూరు-ఎర్నాకులం, కేరళ స్టేట్.

శ్రీ పంత్ హెచ్చరిక

ప్రణాళికలను విమర్శించక అమలుకు తోడ్పడాలని విజ్ఞప్తి

బెంగుళూరు, డిసెంబరు 21: "మానవశక్తిని, ధనాన్ని, సామగ్రిని సాధ్యమైనంత ప్రయోజనకరంగా వాడుకోవాలి. వ్యవసాయానికీ, పరిశ్రమలకూ, భారీపరిశ్రమలకూ, లఘు పరిశ్రమలకూ, గ్రామీణ పరిశ్రమలకూ, కుటీరపరిశ్రమలకూ, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలలో సమతూకం కుదరాలి. ఉత్పత్తి సరిగా సమంగా పంపకం అయ్యేటట్లు చూడాలి" అని పంచవర్ష ప్రణాళిక గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ గోవింద వల్లభ్ పంత్ వివరించారు.

భారతదేశం అభివృద్ధి కార్యక్రమ నిర్వహణలో జాలప్రయోగం చేయలేదనీ, ప్రజాస్వామిక పద్ధతులే అనుకూలమయినవనీ, ఈ రీత్యా ఉత్పత్తి నీ జీవన ప్రమాణాలనూ పెంచలేకపోతే ఆర్థికవ్యవస్థ పూర్తిగా పతనమైపోయే ప్రమాదం ఉన్నదనీ శ్రీ పంత్ హెచ్చరించారు.

ఉత్పత్తి పెరగకపోతే ఏ అవసరాలూ తీరక, దేశం వెనకపడిపోయి, కొత్తకొత్తలా అసంతృప్తి పెరగవలసివస్తుందంటూ శ్రీ పంత్ ఇలా అన్నారు: పాలకులేతలలో ప్రజాస్వామ్య వ్యవస్థ మరిపోయింది. మనం ఆధ్యాత్మికంగా ఆర్థికంగా అభివృద్ధిపొందడానికి పూనుకున్నాము. ప్రజాస్వామ్యాన్ని ఆచరించి పథకాలు అమలు చేసుకుంటున్నాము. చాలా విషమపరిస్థితిలో ఉన్నాము. ప్రణాళిక అనేక్యాన్ని అవగాహన చేసుకోకపోతే ఘోరంగా తప్పు చేసినవారమవుతాము. ప్రజాస్వామ్యమూ, సమసమాజ సురక్షితంగా ఉండాలంటే ప్రణాళికలు తప్పనిసరి. మనం కష్టపడితే మన పిలలు బాగా సుఖపడగలుగుతారు. అభివృద్ధికల ఆధారాలను వినియోగించుకోవడానికి తగ్గ ఉత్పత్తిని చేయడం ప్రస్తుతం అవసరం. అంతేగానీ ప్రణాళిక పెదవాచిన్నదా అదే వాదంతూలాన ప్రయోజనం లేదు. తెలివి తేటలతో ప్రణాళిక అమలుకు ప్రజలు తోడ్పడాలి. లేకపోతే కలగబోయే అవస్థలు భరింపవలసివస్తుంది.

నెహ్రూను చూపండి, ఓటు వేస్తాను!

క్రిందటి ఎన్నికలలో ఒక వృద్ధురాలి పట్టు

న్యూఢిల్లీ, డిసెంబరు 20: క్రిందటి సాధారణ ఎన్నికలలో జరిగినచిత్రమైన సంఘటనలు ఎన్నికల సంఘం నివేదికలో పేర్కొన్నారు.

బీహార్ లో పోలింగు కేంద్రానికి వచ్చిన వృద్ధురాలు 'పండితజవహరూను చూపండి, తరువాత ఓటు వేస్తాను' అని పట్టుపట్టి కూర్చున్నది. ప్రధాన మంత్రి అక్కడ కనబడని ఆమెకు సమస్యకు పరిష్కారం చెప్పడానికి అక్కడివారికి తలప్రాణం తోకకు వచ్చింది. అప్పుడు గాని ఆమె ఓటు వేయలేదు.

మరొక సంఘటన మద్రాసు రాష్ట్రంలో జరిగినది. ఒక వృద్ధురాలు పోలింగు కేంద్రంలో బాలట్ పెట్టెలు ఉన్న గదిలో ప్రవేశించి, "తల్లీ ఈ కాలంలో రాజాలు అయినా మంత్రులు అయినా నీమాలంగా సేకరా, పూర్వంలాగా మాకు చాకరా కావలసినంత బియ్యం లభించేటట్లు చేయమ్మా" అని విగరగా ప్రార్థించడం అందరు విన్నారు.

కాశాబాబాలా అనుభవించవలసివస్తుందంటూ శ్రీ పంత్ ఇలా అన్నారు: పాలకులేతలలో ప్రజాస్వామ్య వ్యవస్థ మరిపోయింది. మనం ఆధ్యాత్మికంగా ఆర్థికంగా అభివృద్ధిపొందడానికి పూనుకున్నాము. ప్రజాస్వామ్యాన్ని ఆచరించి పథకాలు అమలు చేసుకుంటున్నాము. చాలా విషమపరిస్థితిలో ఉన్నాము. ప్రణాళిక అనేక్యాన్ని అవగాహన చేసుకోకపోతే ఘోరంగా తప్పు చేసినవారమవుతాము. ప్రజాస్వామ్యమూ, సమసమాజ సురక్షితంగా ఉండాలంటే ప్రణాళికలు తప్పనిసరి. మనం కష్టపడితే మన పిలలు బాగా సుఖపడగలుగుతారు. అభివృద్ధికల ఆధారాలను వినియోగించుకోవడానికి తగ్గ ఉత్పత్తిని చేయడం ప్రస్తుతం అవసరం. అంతేగానీ ప్రణాళిక పెదవాచిన్నదా అదే వాదంతూలాన ప్రయోజనం లేదు. తెలివి తేటలతో ప్రణాళిక అమలుకు ప్రజలు తోడ్పడాలి. లేకపోతే కలగబోయే అవస్థలు భరింపవలసివస్తుంది.

విచారణ లేకుండా తీర్పు

ఏలూరు మేజిస్ట్రేట్ చర్యపై హైకోర్టు విమర్శ

హైదరాబాదు, డిసెంబరు 20: మాజీ కాపు సభ్యుడు శ్రీ మూగంటి బాపిరెడ్డి మరో 25 మంది గుంటూరు జిల్లా పెంకట్రామయ్యను అడగించి జేబులో ఉన్న రు 225 కాజేశారన్న ఫిర్యాదు ఆధారరహితమని తేలిపోయినప్పుడు, తప్పుడు ఫిర్యాదు చేసినందుకు పెంకట్రామయ్యను పెదనన్నలో విచారణకు హాజరు కావలసిందిగా ఏలూరు సెకండ్ కాస్ మేజిస్ట్రేటు ఇచ్చిన ఆదేశాన్ని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మునికన్నయ్య రద్దుచేశారు. పెంకట్రామయ్య దాఖలు చేసిన రివిజన్ దరఖాస్తుపై ఈ నిర్ణయం చేశారు.

ఈ సంఘటన జరిగినట్టు పెంకట్రామయ్య ముందూరు పోలీసు స్టేషనులో 1956 నవంబరులో ఇచ్చిన ఫిర్యాదును పోలీసులు పరిశీలించి ఆధార రహితమని తేల్చారని పార్లమెంటు ఎన్నికలకు పోటీ చేస్తున్న శ్రీ బాపిరెడ్డిను అవమానపరచేందుకే ఈ విధంగా తప్పుడు ఫిర్యాదుచేశారని పోలీసులు అభిప్రాయపడ్డారని నేరారోపకులు వాదించారు. ఏలూరు సెకండు కాస్ మేజిస్ట్రేటు ఎదుట పోలీసులు ఛార్జీషీటు దాఖలు చేశారు. దానిపై సెషన్సు కోర్టులో విచారణకు హాజరు కావలసిందిగా మేజిస్ట్రేటు ఆదేశించారు.

ఇటువంటి సందర్భాలలో మేజిస్ట్రేటు అనుమతి లేకుండా పోలీసులు విచారణ జరుపకూడదని, ఛార్జీషీటు కూడా దాఖలుచేసి వుండకూడదని పెంకట్రామయ్యతరపున న్యాయవాది వాదించారు. పైగా పోలీసులకుకూడా విచారించకుండానే సెషన్సుకు హాజరుకమ్మని మేజిస్ట్రేటు ఆదేశించడం పొరబాటేనని నిందితులతరపున వాదించారు.

పోలీసులు ఛార్జీషీటును మామూలు ఫిర్యాదుగా మార్చి మే పరిగణించి ఉండాల్సిందనని, సాక్షులనువిచారించకుండా ఇటువంటి సందర్భాలలో అటువంటి ఆదేశాలివ్వడం తగదని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. చట్ట ప్రకారం నేరాన్ని విచారించి తీర్పు ఇవ్వవలసిందిగా తిరిగి మేజిస్ట్రేటుకే పంపించారు.

శ్రీ అడవి రామారావు, శ్రీ యస్. కృష్ణమూర్తి, దరఖాస్తుదారు తరపున, శ్రీ డి. శివరామకృష్ణ పబ్లిక్ ప్రాసిక్యూటరు తరపున వాదించారు.

సరిహద్దుల్లో ఇంకా పాకిస్తాన్ కాల్పులు

కరీంగంజ్ (అస్స

రోమా శేఖవృద్ధి తైలం. రోమాలతో మీరే వ్యయముగా జుట్టును ఒత్తుగా పెంచేశాలాన్ని తయారు చేసుకోవచ్చు. పేనుదుమ్ము, జుట్టు రాలడం, జుట్టు రాలడం, ముందుగానే తెల్లబడడం, నివారించగలం అని హామీపైన పనితనముతో తయారు చేయబడినది ఎనిమిది. రోమాలను తుడుచుకుని గట్టి పరచి జుట్టు ఒత్తుగా, పెరగడానికి దోహదమిస్తుంది.

కాశ్మీర్ స్నో. ఇతర సౌందర్య సాధనాలను తయారు చేయుచున్నవారు దీని పుష్పత్తి చేస్తున్నారు.

"హిందూస్థాన్" హరిజాంటల్ గోల్డ్ స్టార్టి డీసెల్ ఇంజనులు రేసుండి 81 హా. ప. వరకు సిద్ధంగా వున్న స్టాకు నుండి లభించును. Hindustan Engineering Co., Ropewalk St. Rampart Row, Fort, Bombay-1.

చిట్ టెండరు నోటీసు

కీలు చేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ స్టేటు పోరు ఆఫీసరు, కాకినాడగారిచే 22-1-1959 న తేదీ సాయంకాలము 5 గంటలవరకు ఈ దిగువ సుదహరించిన పనికిగాను తీసికొనబడును. టెండరు డాక్యుమెంటు దరఖాస్తుపైన ఈ దిగువ సుదహరించిన పైకము చెల్లించి 19-12-58 నుండి 19-1-59 వరకు ఆఫీసుపనిచేయు కాలములో పొందవచ్చును. టెండరు డాక్యుమెంటు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

పనిపేరు: కాకినాడ పోరులో రెండవ, మూడవ వార్డుల మధ్య ఒక రెయిన్ వాటర్ డ్రెయిన్ కాంక్రీటు కెట్టి కట్టుట.

ఒకపెట్టు టెండరు డాక్యుమెంటు ఖరీదు: రూ. 17.84 (పదిహేడురూపాయలు ముప్పది నాలుగు నయా పైసలు) ఎర్నెస్టు మనీ డిపాజిట్: రూ.1,100/- సెక్యూరిటీ డిపాజిట్ రూ. 1,100/-

ఎల్. టి. ఎట్టీ,
స్టేటుపోర్టు ఆఫీసరు.
స్టేటుపోర్టుఆఫీసు, కాకినాడ.

మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ కిందట సుదహరించిన పీరెలు, జాబితాలు సుదహరించిన పీరెలు, జాబితాలు సుదహరించిన పనులకు టెండర్లు పి. 29-12-58 సాయంత్రము 5 గం.ల వరకు మునిసిపల్ కమీషనరుచేగాని లేక వారిచే అధికారమీయబడిన వారిచేగాని మునిసిపల్ ఆఫీసులో తీసికొనబడును. అదేరోజున సాయంకాలం 6-30 గం.లకు అప్పటికి వారమయిన టెండరుదారుయొక్క సమక్షంలో టెండరు తెరువబడును. ఆర్థిక వాగ్దానములు చేసిన మీదట టెండరు మంజూరులు ఇవ్వబడును. ప్రతి టెండరుకు రూ. 120 టెండరు డిపాజిట్లుగా చెల్లించబడును.

1. గ్యారంటీగల ఈ దిగువ సుదహరించిన రంగులలగల పీరెలు కాం. 40. నెం 7 44 అం. వెడల్పు, 224.
1. ఆకుపచ్చ.
2. పసుపు.
3. నీలం.
4. తెలుపు.
5. లేత ఎరుపు.
6. ముదురు ఆకుపచ్చ.
7. కాఫీ పొడవు రంగు.
8. నలుపు.
9. పైరంగులుకల జాబితుగుడ్డ. కాం. 40.40,45అం. వెడల్పు.168. గజములు.

(సం.) కె. మోహనరావు,
కమీషనరు, మరియు మ్యునిసిపల్ హెల్త్ ఆఫీసరు. ఇన్‌చార్జీ.,

సి. పి. డబ్ల్యు. డి మద్రాసు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు సెంట్రల్ డివిజన్ (వార్తు) సెంట్రల్ పి. డబ్ల్యు డి. కిల్పాకు, మద్రాసు - 10 వారిచే, ఇండియా ప్రెసిడెంటుకు మారుగా సి. పి. డబ్ల్యుడి, స్టేటు పి. డబ్లు డి, ఎం. ఇ ఎస్. రైల్వేలు అమలు జరిపిన పనిలోని కంట్రాక్టర్లు నుండి 8-1-59 తేదీ పో॥ 8 గంటలవరకు (1) II (ఎ) టైపు క్వార్టర్సు 4 నెంబరు కాకినాడ పి & టి స్టాఫ్‌నకై కట్టుటకున్ను (2) I టైపు క్వార్టర్సు 6 నెంబర్లు కాకినాడ పి & టి స్టాఫ్‌నకై కట్టుటకున్ను టెండరు కోరబడుచున్నవి. 1-వ అయిటమునకు ఎస్టిమేటు విలువ రు. 28,486, బయానాసొమ్ము రు 711/- (2) వ అయిటమునకు ఎస్టిమేటు విలువ రు. 26,874 బయానాసొమ్ము రు. 622- రొక్కముగా గాని, ఖజానా చలానా ద్వారాగాని బయానాసొమ్ము చెల్లించని టెండరు వెంటనే నిరాకరింపబడును. టెండరు ఫారములు, కంట్రాక్టు కాలాకు యితర వివరములు, కావలసిన వారు కంట్రాక్టర్ పట్టీలో తమ పేరుగలట్టి దాఖలాలు, ఇరాకంటాక్సు చెల్లించిన సర్టిఫికెటు దాఖలాలు చూపించి, 6-1-59 తేదీ వరకు పై ఆఫీసునందు లేదా సబ్ డివిజనల్ ఆఫీసు, విజయవాడ సెంట్రల్ సబ్ డివిజన్, సెంట్రల్ పి. డబ్ల్యుడి, విజయవాడ-2 వారి నుండి గాని ఒక్కొక్క అయిటమునకు పెట్టు 1 టికి రు. 5/- వంతున (యాభై నొమ్ము తిరుగురాదు) చెల్లించి పొందవచ్చును DA 936(19).

పి. వి. జి. రాజు ప్రభృతులపై చర్య

ఆంధ్రప్రదేశ్ పోలీసుపార్టీ హెచ్చరిక

హైదరాబాద్, డిసెం 19: క్రియుతులు పి. వి. జి. రాజు, బిపిన్‌పాల్ దాసు, వి. మహాదేవ్ సింగ్‌లపై చర్య తీసుకుంటామని మెండిపట్టు పట్టే ఎడల కేంద్ర పోలీసుపార్టీ విడిపోవలసి వస్తుందని ఆంధ్రప్రదేశ్ పోలీసు పార్టీ హెచ్చరించారు.

రాష్ట్ర సంఘం ఈ ప్రతిపాదనను రెండు రోజులపాటు పరిశీలించి కేంద్రపోలీసుపార్టీ ప్రతిపాదనను నిరసిస్తూ తీర్మానం చేశారు.

గణితంలో పరిశోధనకై పారిస్ ప్రయాణం

కాకినాడ, డిసెంబరు 18 :— శ్రీ కొంటి శ్రీనివాసాచార్యులు, (కాకినాడలో ప్రముఖ న్యాయవాది శ్రీ కొంటి రాఘవాచార్యులు పుత్రుడు) బొంబాయిలో తాత ఇన్‌స్టిట్యూట్‌లో రిసెర్చి అసిస్టెంటుగా పని చేస్తూ పారిస్ విశ్వవిద్యాలయంలో గణితశాస్త్రంలో పరిశోధన లు చేసేందుకై ఫ్రెంచి ప్రభుత్వపు ఉపకారవేతనంపై యిటీవల పారిస్ వెళ్ళారు.

కనకాయలంకపై దాడి: 9 మంది అరెస్టు

నరసాపురం, డిసెంబరు 17 :— సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. ఎస్. శర్మ, సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ ఎమ్. ఎ. సింగు, శ్రీ ఎస్. వి. ఆర్. ఎల్. నరసింహాచారి, మరికొంత సిబ్బందితో డొడ్డిపట్లబద్దనున్న కనకాయలంక గ్రామంపై నిన్న దాడిజరిపి 9 సారాబట్టీలు పట్టుకున్నారు. 5 గాలన్ల సారా స్వాధీనం చేసుకుని 50 గాలన్ల ఊట నాశనం చేశారు. 9 మందిని అరెస్టు చేశారు. (స్వ. వి.)

అరవిందుని అవశేషాలు

కలకత్తా, డిసెంబరు 19 : అరవిందుని అవశేషాలను పాండిచ్చేరిలోని సమాధిలో ఒక ఆశ్రమంలో పెట్టే శీఘ్రమే 21 వ తేదీన చేస్తారు. ఈ ఉత్సవం 'పంగనీ' అనే మరి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ సంస్థకు రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ పి. సి. సేన్ అధ్యక్షుడు. శీఘ్రవరి 21 వ 'మాతృదేవి' జన్మదినం.

పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గ సమావేశం

కటక్, డిసెంబరు 20: ప్రజాసోషలిస్టుపార్టి జాతీయ కార్యనిర్వాహక వర్గం లోగడ నిశ్చయించినట్లుగా ఒరిస్సా రాష్ట్రంలోని పూరీలోగాక అలహాబాదులో డిసెంబరు 28, 29, 30 తేదీలలో సమావేశం అవుతుందని ఒరిస్సా రాష్ట్ర సంఘాధ్యక్షుడు శ్రీ నిత్యానంద పండిట్ నేడు ప్రకటించారు.

కార్యవర్గ సమావేశానంతరం కేంద్ర మండలి డిసెంబరు 31, జనవరి 1, 2 తేదీలలో సమావేశం అవుతుందనికూడా ఆయన చెప్పారు.

అమ్మకము

వ్యూహ సొసైటీలాకు డీజెలు, పెట్రోలు, లారీలను, అని ప్రస్తుతమున్న కండిషనులలోనే కొనుటకు ఆఫరు కోరబడుచున్నవి. వివరములు కావలసిన వారు సుద్రాసు కో-ఆపరేటివ్ హోటారు ట్రాన్స్పోర్టు సొసైటీ (థారీ ఎక్సుసర్వీస్ మెన్) లిమిటెడ్, పోర్టుగేట్ దర్శివిధి, సుద్రాసు-1. వారి ద్వారా పొందవలెను.

గుంటూరు మునిసిపాలిటీ

ఇంజనీరింగు శాఖలో రు 70-8-115 స్కేలు ఒక డ్రాఫ్ట్స్ మన్ పోస్టు 85-1-55 స్కేలులో ఒక లేడర్ ఉద్యోగాలకు G.O.No. 8750 L&M తేదీ 21-9-52 మరియు G.O.No. 4088 L. A. తేదీ 21-11-40 ప్రకారము నిర్ణయింపబడిన యోగ్యతలు కలవారి నుండి 7-1-59 తేదీలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. కరపు బత్రము మామూలు ప్రకారం వుండును.

మహమ్మద్ బషీర్ అహమ్మద్
మునిసిపల్ కమిషనర్, గుంటూరు.

దక్షిణ రైల్వే

సుద్రాసు-బొంబాయి సదరను వారమునకు రెండుసార్లు నెం. 14, నెం. 18 మద్రాసు-బొంబాయి వైపిక్కీ జనతా ఎక్స్‌ప్రెస్ బండ్లద్వారా 1958 డిసెంబరు 22 వ తేదీనుండి, టైపిక్కీ పార్సిల్ వాన్ సర్వీసు ప్రవేశపెట్టబడును. ఈ సర్వీసు మద్రాసువైపునుండి సోమవారములు, శుక్రవారములలో నుండును. అందువలన నెం. 14 మద్రాసు-బొంబాయి టైపిక్కీ జనతా ఎక్స్‌ప్రెస్ ద్వారా బొంబాయికి, మద్రాసు-బొంబాయి మార్గ మధ్యములో యీ బండి ఆగు స్టేషనులకు, ఆ స్టేషనుల ద్వారా పోవు యితర ప్రదేశాలకు, త్వరగా చెడిపోవు వస్తువుల పార్సిలు తొట్టి నిర్బంధములు లేకుండా ధారాళముగా బుక్కు చేయవచ్చును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.
20-12-1958.

మారెటుధరలు

బట్టల పరిశ్రమలోని వివిధ రంగాల అభివృద్ధి

సమన్వయపరచడం అవసరమని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 19: బట్టల పరిశ్రమలోని వివిధ రంగాల అభివృద్ధిని సమన్వయ పరచవలసిన అవసరం అధికమని భారతప్రభుత్వ వాణిజ్య పారిశ్రామికశాఖ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు చెప్పారు.

ఇటీవల పునర్నిర్మించిన అఖిలభారత చేనేత సంఘం మొదటి సమావేశంలో శ్రీ శాస్త్రి ఇంకా ఇలా చెప్పారు:

"అధిక సంఖ్యాకులకు జీవనోపాధి కలిగించడానికి చేనేత పరిశ్రమకు అవకాశం ఉన్నది. ఇది నిజమే అయినా పనులు చూపడానికి బట్టల మిల్లులకు పరిమితమైన అవకాశమే ఉన్నప్పటికీ వాటికి దబ్బుతగలడానికి వీలులేదు.

"మరమగ్గాల సంఖ్యను ఇతోధికంగా పెంచడానికి అనుమతించడ వీలులేదు. కాని ఒక్క బట్టల మిల్లు మాత్రమే లేని రాష్ట్రాలలో మరమగ్గాలు కొలకొల్పడానికి కోరే పక్షంలో ఆ రాష్ట్రాలను నిరోధించడం జరుగదు.

"పరిశోధన, మార్కెటింగు, డిజైనింగు, చేనేత కార్మికులకు కనీస గృహాలు నిర్మించడము ముఖ్యమైన కార్యక్రమాలనిర్వహణకు ఇతోధికంగా ఖర్చు చేయవలసిన అవసరం ఉన్నది.

కొనుగోలు జరుగుతుందని కూడా తెలుస్తున్నది.

ప్రాజెక్టు నిర్మాణ సంస్థకు లాభం

న్యూఢిల్లీ, డిసెంబరు 19: జాతీయ ప్రాజెక్టుల నిర్మాణ సంస్థకు 1957-58 వ సంవత్సరంలో 8,29,000 రూపాయల లాభం వచ్చినది. ఈ సంస్థను అ సంవత్సరంలోనే నెలకొల్పడం జరిగినది.

నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి శ్రీ కైలాస్ నాథ్ లాల్ భోపీ ఈ వేళ ఆ సంస్థ లెక్కలను లోక్ సభకు సమర్పించారు.

వాగన్ల నిర్మాణం అభివృద్ధి

న్యూఢిల్లీ డిసెంబరు 19: భారత దేశంలో రైల్వే వాగన్ నిర్మాణం దేశం స్వతంత్రమైన నిదట ఆరురెట్లు పెరిగిన దని అధికారి రీత్యా ప్రకటించారు.

1947-48 లో సుమారు 8,100 వాగన్లు దేశంలో నిర్మించారు. 1952-53 లో 6,888 వాగన్లు నిర్మించారు. 1957-58 లో 17,890 వాగన్లు నిర్మించారు.

ఉక్కు 'చీకటి బజారు' వ్యాపారం

న్యూఢిల్లీ, డిసెంబరు 19: కచ్చేరీ ఏరియా అధికారి దేశంలోని కొన్ని ఉక్కు కర్మాగారాలు పని చేయడం ప్రారంభం అవుతుండని, దానితో ఉక్కు 'చీకటి బజారు' వ్యాపారం అంతం అవుతుందని ఉక్కు, గనులు, ఇంధనాల శాఖ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ఈ వేళ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ జాయింటు సంఘ సమావేశంలో చెప్పారు.

ఈ సెలవురోజు భిల్లాయ్, దుర్గాపూర్ కర్మాగారాల నిర్మాణం పూర్తి అవుతుంది. జనవరి, ఫిబ్రవరి నెలలలో 'బ్లాస్ట్ ఫర్నేసు' లు పని చేయడం ప్రారంభించగలవు.

దుర్గాపూర్‌లో రసాయనిక ఎరువుల ఫాక్టరీ స్థాపించడం జరుగుతుంది. కాని భిల్లాయ్‌లోనూ, దుర్గాపూర్ లోనూకూడా ఎరువుల ఫాక్టరీలు స్థాపించే విషయమై ఇంకా నిర్ణయం జరపలేదని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, డిసెంబరు 20:— బొంబాయి మార్కెటులో ఈ వేళ నుగిలిపు ధరలు ఇలా ఉన్నవి; బాటాలు:

కాకా ఆర్డినరీ	172.50
ఇండియన్ బరస్	25.55
బొంబాయి డెయింగ్	55.50
కోహినూరు	288
వ్యవసాయ	204.25
సెంట్రల్	87
సెంచరీ	416.25
కింగ్లెక్స్	169
ఇండు ఆర్డినరీ	8.48
ఇండు డెఫర్డ్	1.08
ఆబాలో	1.24
నేషనల్ రేయాన్స్	280.25
బొంబాయిబర్మా(ప్రాపర్టి)	47.50
అపోలియోమిల్స్ సిమెంటు	149.75
జిగ్జిజాగ్ సిమెంటు	128
సింధియా స్టీమ్‌షిప్	21.12
ఫ్లవర్ షుగర్	159
కాకాలాగో	157
కాకా కెమికల్స్	14 40
బి. పి. పెట్రోల్	2 02
ఇండియన్ కాపర్	3.54
ఇండియా స్టీమ్‌షిప్	14.52
హింద్ మోటార్స్	6.56
యునైటెడ్ కమర్షియల్ బాంకు	66 50
టి. టి. సి.	3.60
విక్టోరియా ఆర్డినరీ	1.52
విక్టోరియా ప్రిఫర్డ్	8
ఫీనిక్స్	258
క్వాన్	845
కాకా మిల్స్	85.75
బింగో	183.50
ఫౌంటెన్	404

ప్రతి:

టి. సి. సి. మెంగలాయి జరిలా మూర్తి	681.75

గొల్లపోలు పాఠశాల పూర్వ విద్యార్థులకు విజ్ఞప్తి

గొల్లపోలు, డిసెంబరు 16: ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థి సంఘ ప్రథమ వార్షికోత్సవం జనవరి 4, 5, 6 తేదీలలో జరుగుతుందని వివిధ పోటీలలో పాల్గొనే పూర్వవిద్యార్థులు ఈ నెల 25లోగా తమ పేర వ్రాయాలని కార్యదర్శి శ్రీ ఆర్. చిట్టియ్య ప్రకటిస్తున్నారు.

దీర్ఘకాలిక డిపాజిట్ పథకం

కొత్తసంవత్సరంనుంచి పోస్టాఫీసుల్లో అమలు

న్యూఢిల్లీ, డిసెంబరు 20; 1959 వ సంవత్సరం జనవరి 1 వ తేదీనుంచి భారతప్రభుత్వం పోస్టాఫీసు దీర్ఘకాలిక పథకం అనేదానిని అమలు జరుపుతున్నది. క్రమమైన ఆదాయం వున్నవారికోసం దీనిని ఉద్దేశించారు. నెల నెలకి యిలాటివారు అయిదు సంవత్సరాలకుగాని, పదిసంవత్సరాలకాలానికి గాని డిపాజిట్లు చేయవచ్చు. ఈ కాలం ముగిసిన చివరకి వడ్డీతో సహా వీరికి సొమ్ము ముట్టుతుంది. ప్రతి నెలవారి పది రూపాయలచొప్పున అయిదు సంవత్సరాల వరకూ డిపాజిట్టు చేస్తే ఇది పక్వమైన కాలానికి 650 రూ. లవుతుంది. పది సంవత్సరాల పదు అయితే 1450 రూ. లవుతుంది. ఈ మొత్తంమీద రాబడి పన్నుగాని, అధికసుంకంగాని వుండదు.

ఈ స్కీము పనిచేస్తున్నప్పుడు పని చూసే అన్ని తపాలాఫీసుల ద్వారా అమలు జరుపుతారు. వ్యక్తులుమాత్రమే యిందులో డిపాజిట్టుచేయి వలెనని. ఒక్కొక్కవ్యక్తి అయిదు సంవత్సరాల పద్దుఅయితే నెలవారి 200 రూపాయల వరకూ డిపాజిట్టుచేయవచ్చు. పదిసంవత్సరాల పద్దుఅయితే నెలకి 100 రూ. ల వరకూ చేయవచ్చు. ఇద్దరు వ్యక్తులు గనుక ఉమ్మడిగా డిపాజిట్టు చేయాలనుకుంటే యీ పై పెర్సెంటు ప్రమాణాలకి రెటింపు మొత్తం చేయవచ్చు.

నెలవారి తీసుకునే డిపాజిట్టు ఐదు రూపాయలు, పది రూపాయలు, 20 రూపాయలు అన్న నిరక్షరమైన మొత్తాలు గాను లేక 50 రూ. లు, 100 రూ. లు 200 రూ. లు అన్న మొత్తాలుగానూ నెలకు ఒక సారిమాత్రం తీసుకుంటారు. పెట్టుబడి పెట్టిన సొమ్ము పక్వం కాకముందే డిపాజిటుదారు ఎవరైనా కొంత మొత్తం తీసుకోవాలంటే, కొన్ని పరిస్థితుల్లో నూరింట 50 వంతులవరకూ తీసుకోవచ్చు. ఇదిగాక అయిదు సంవత్సరాల పద్దయితే అయిదుసారివరకున్నూ, పది సంవత్సరాల పద్దయితే పదిసారివరకున్నూ డిపాజిట్టుదారు తెలియపుల చేయకపోయినా ఎక్కడ అలాగే వుంచాలని కూడా ఒక సౌకర్యం ఏర్పరిచారు. ఒకవేళ పద్దు ప్రకారం వరుసగా డిపాజిట్టు చేయలేకపోతే ఆ మొత్తం పండిన తర్వాత అందుకు తగిన ప్రమాణంలో డిపాజిట్ దారుకు సొమ్ము ముట్టుతుంది.

ఈ విషయమై యింకా వివరాలు ఎవరైనా తపాలాఫీసు సేవింగ్సుబ్యాంకు సంచిగాని, జాతీయసేవింగ్సు నిధిసంచిగాని తెలుసుకోవచ్చు.

టిటోకు భారత డిప్లొమాటిక్ కోడు

న్యూఢిల్లీ, డిసెంబరు 19: యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో తమ 'గాలెట్' నౌకలో ఇండోనీషియాకు బయలుదేరి, భారత తీర జలాలనుండా ప్రయాణం చేస్తున్న సందర్భంలో మన నౌకా దళానికి చెందిన "రంజిత్", "లాక్ పుట్" "రాణి" డిప్లొమాటిక్ టిటోకు తోడుగా వెళ్ళాయి. ఈ డిప్లొమాటిక్ శ్రీ టిటోకు గౌరవార్థి సందర్శన సమర్పించాయి.

తమకు తోడుగా భారత నౌకాదళాన్ని పంపినందుకు కృతజ్ఞత తెలుపుతూ ఉన్న రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు శ్రీ టిటో సందేశంపంపారు. "మీ దేశానికి సమీపంగా వెడుతున్న సందర్భంలోమీరు నౌకాదళాన్ని తోడు తోడుగా పంపినందుకు కృతజ్ఞత. మిత్రులను, భారతి ప్రజలను మరీ మరీ చూడాలనిపించేలాగే కోరుతున్నాను" అని శ్రీ నెహ్రూకు శ్రీ టిటో సందేశం పంపారు.

భారత ప్రభుత్వం భాపలఅయోమయం

నెహ్రూ చలోక్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 19: దేశంలో అందరు రచయితలలో పున్నట్టే, భారత ప్రభుత్వంలో గూడా జవానికి అర్థం కాని పద్ధతిలో రచన సాగించే జబ్బు పట్టివున్నదని ప్రధాన మంత్రి నేడు పేర్కొన్నారు.

కాగితం వాడకంలో భారత ప్రభుత్వం అందవేసిన చెయ్యి అని, అంత కాగితాన్ని దేశంలో మరెవ్వరూ వాడటంలేదని గూడా చెప్పారు. "ఇది గూడా ఒక మేలే, ఇతరులు అంత కాగితందొరక్కుండా పోతోంది. అందరికీ కాగితం దొరికి, అది పుస్తకాలు అచ్చువేయడానికి ఉపయోగపడితే, ఆ పుస్తకాలను పెట్టడానికి చోటు కన్పించని స్థితి ఏర్పడిపోతుంది. అమెరికాలో ఇంతేనని విన్నాను. అక్కడంతా అచ్చయిన ప్రతిపుస్తకాన్ని రాయడం మొదలు పెడితే; ఆ దేశమే పట్టదట. మరి ఆ దేశం చాలా పెద్ద దేశం" అన్నారు.

అందరికీ అర్థమయ్యే పద్ధతిలో రచనలు

రచయితలకు నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 19: పుస్తకాలు వ్రాసేటప్పుడు, రచయితలు, అని ఏ కొద్దిమంది దక్కుతుందో వారికి అర్థమయ్యే పద్ధతిలో రచనలు సాగించే జబ్బు పట్టివున్నదని ప్రధాన మంత్రి నేడు పేర్కొన్నారు.

కాగితం వాడకంలో భారత ప్రభుత్వం అందవేసిన చెయ్యి అని, అంత కాగితాన్ని దేశంలో మరెవ్వరూ వాడటంలేదని గూడా చెప్పారు. "ఇది గూడా ఒక మేలే, ఇతరులు అంత కాగితందొరక్కుండా పోతోంది. అందరికీ కాగితం దొరికి, అది పుస్తకాలు అచ్చువేయడానికి ఉపయోగపడితే, ఆ పుస్తకాలను పెట్టడానికి చోటు కన్పించని స్థితి ఏర్పడిపోతుంది. అమెరికాలో ఇంతేనని విన్నాను. అక్కడంతా అచ్చయిన ప్రతిపుస్తకాన్ని రాయడం మొదలు పెడితే; ఆ దేశమే పట్టదట. మరి ఆ దేశం చాలా పెద్ద దేశం" అన్నారు.

చలనచిత్ర పరిశ్రమకు ఆర్థికసహాయ సంస్థ

కొద్ది ఎత్తున ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 19: ఫిలిం ఫైనాన్సు కార్పొరేషన్‌ను నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నదని, ముందు కొద్ది ఎత్తున దీన్ని నెలకొల్పి, ఆర్థిక సామర్థ్యం కుదరగానే పెద్దదాన్ని చేస్తుందని కేంద్ర సమాచార ప్రసార శాఖల మంత్రి డా॥ కేస్కర్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ కార్పొరేషన్ స్థాపనకుగాను జరగవలసిన విల్లరపనులన్నీగూడా పూర్తిఅయినట్లు ఆయన సభవారికి ఈ సందర్భంలో తెలియజేశారు. ధనాభావంవల్ల ఇంకా ఇతరకష్టాలవల్ల ఈ సంస్థను ఇంతకంటె ముందు స్థాపించడానికి వీలులేకపోయిందని చెప్పారు.

భారత సినిమాటోగ్రాఫ్ చట్టం సవరణ బిలును గూర్చి చర్చ శేషితో పూర్తి అయింది. చర్చకు మంత్రి డా॥ కేస్కర్ సమాధానం ఇచ్చిన అనంతరం సభవారు ఆ సవరణ బిలును ఆమోదించారు.

చలనచిత్ర పరిశీలన సంఘం చేసివున్న సిఫార్సులను అన్నింటినీ దాదాపుగా ప్రభుత్వం ఆమోదించిందని, అయితే డబ్బు ఇబ్బందులలో వున్నందువల్ల వాటిని వెంటనే అమలు జరుపలేక పోతున్నదని, క్రమంగా ఆ సిఫార్సుల ప్రకారం అన్ని పనులను ప్రభుత్వం చేస్తుందనీ, డా॥ కేస్కర్ చెప్పడి చేశారు.

సంఘ సిఫార్సులు

చలనచిత్ర పరిశీలన సంఘం తన సిఫార్సులలో, (1) ఒక ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌ను పెట్టాలని (2) ప్రొడక్షన్ బూరోను నెలకొల్పాలని (3) ప్రీ సెన్సార్ షిప్ బూరోను ఏర్పాటు చెయ్యాలని (4) ఫిలింఫైనాన్స్ కార్పొరేషన్‌ను స్థాపించాలని ప్రభుత్వాన్ని కోరింది.

ఇప్పుడు ప్రభుత్వానికి డబ్బు ఇబ్బందులువున్నా ఫిలిం ఫైనాన్సు కార్పొరేషన్‌ను మాత్రం కొద్ది ఎత్తున స్థాపించడానికి నిర్ణయించింది.

దేశంలో చలనచిత్రాల ప్రమాణం అంత బాగా వుండటంలేదని సభ్యులు చేసిన విమర్శలో డా॥ కేస్కర్ ఏకీభవించారు. "చలనచిత్రాల ప్రమాణం పెరగడం డబ్బుతో కూడినపని ప్రభుత్వం దగ్గర ఇప్పుడు డబ్బులేదు. కొంచెం విసులుబాటు చిక్కగానే, దీని సంగతి చేసు ఆలోచిస్తాను" అన్నారు.

సెన్సార్ అధికారం

ఫిలింలను సెన్సారు చెయ్యడం వ్యవహారాలను గురించి మాటాడుతూ ఈ సెన్సారు సంఘాలకు చిత్రాలలో అసభ్యంగావున్న భాగాలను తొలగించడంతప్ప వేరే అధికారం ఏమీలేదని డా॥ కేస్కర్ చెప్పారు. ఈ సంఘాలకు ఇంకా మరికొన్ని అధికారాలు వుండాలని సభ్యులుచేసిన సూచనలతో ఆయన ఏకీభవించారు." అయితే ఈ విషయంలో మనం ఇప్పుడు చెయ్యగలిగింది ఏమీలేదు. రాజ్యాంగంలోనే అటువంటి హక్కులు వున్నాయి" అన్నారు.

హత్యానేరంలో నిందితుల విడుదల

చిత్తూరు, డిసెంబరు 19: మదనపల్లె తాలూకా పెదమండ్యం గ్రామంలో జూలై 17 ఉదయం కప్పాల వారిపల్లె వెంటాడి ఒక తోటలోకి లాక్కుపోయి దారుణంగా హత్యచేశారన్న నేరానికి విచారింపబడిన ఎనిమిదిమంది నిందితులను విడుదల చేయాల్సిందిగా జిల్లా సెషన్సుజడ్జి శ్రీ రామలాల్ కిషన్ తీర్పునిచ్చారు. నేరం రుజువుకాలేదని తీర్పులో పేర్కొన్నారు.

విడుదలైనవారు: అలూరు శేషరామ బెల్లడి చేశారు.

అవసరవస్తువులపై అక్రమ లాభాలకు 5 ఏళ్లు కఠినశిక్ష

రాజ్యసభలో అనధికారబిల్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 19: ఆహార ధాన్యాలు, మందులు, వస్త్రాలు మొదలైన అవసర పదార్థాలను నిల్వచేసే వారికీ, వీటిపై అధిక లాభాలను పొందే వారికీ ఐదు సంవత్సరాలు కఠినశిక్ష విధించాలనే అనధికార బిలును రాజ్యసభలో శ్రీమతి సీతాపరమానంద (కాంగ్రెస్) నేడు ప్రతిపాదించారు.

నిత్యావసరవస్తువుల విషయంలో జరిగే అక్రమాలకు కఠినశిక్ష విధించే పరికాలాలు ఏమీ లేవనీ, అందువల్ల అభివృద్ధి నిరోధకులను కఠినంగా శిక్షించాలనే భావం దేశంలో ప్రబలంగావున్నదనీ ఈ బిల్లు ప్రతిపాదించడానికి గల కారణాలుగా పేర్కొన్నారు.

నిత్యావసరవస్తువులను నిల్వచేయడం లేదా అధిక లాభాలకోసం ధరలను పెంచడం, గిరాకీని సృష్టించేందుకు ఒక ప్రాంతంనుండి మరో ప్రాంతానికి దొంగతనంగా సరకు సంపడంవంటి చర్యలకు ఐదు సంవత్సరాలకు శిక్ష, రు 50 లకు తక్కువ కాకుండాను, వేయి రూపాయలకు మించకుండాను జరిమానా విధించాలని ఈ బిలులో తెలిపారు.

గనుల శుద్ధానికీ, శిక్షణ స్వీకృతికీ శ్రీమతి సరమానంద్ రెండుసవరణబిల్లులను కూడా ప్రతిపాదించారు.

నెహ్రూ జ్ఞాపకశక్తి!

న్యూఢిల్లీ, డిసెంబరు 21: ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటుచేసిన సంవత్సరం ఏదో తాను మరచిపోయానని, ఈ సంఘం ఎప్పటినుంచో అనాదిగా ఉనికిలోనున్నట్లు మాట్లాడడం, ఆలోచించడమే ఇందుకు కారణమనీ అఖిల భారత ప్రణాళిక చర్చా పరిషత్తులో మాట్లాడుతూ ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు ప్రణాళికాసంఘం అధ్యక్షుడు కూడా ఈయనే.

ఈ సంఘం ఎప్పుడు ప్రారంభమైనదీ తమకు స్థూలంగా తెలుసుననీ, కాని సరిగా ఏ సంవత్సరమో తెలియదనీ చెపుతూ, తమ పక్కనే కూర్చున్న ప్రణాళిక మంత్రి శ్రీ నందాను ఆ సంవత్సరాన్నిగురించి శ్రీ నెహ్రూ అడిగారు.

శాసనసభ సమావేశం సమాప్తి

హైదరాబాదు, డిసెంబర్ 20: ఇవాళ కార్యక్రమం పూర్తి అయినతరువాత శాసనసభ నిరవధికంగావాయిదాపడింది.

మరల శాసనసభ ఫిబ్రవరిలో సమావేశమవుతుంద ఏతేది నిర్ణయించి దరిమిలా ప్రకటిస్తారని సభాపతి శ్రీ కాళీశ్వరరావు ప్రకటించారు.

ప్లానింగ్ కమీషన్ భూమి సంస్కరణల బృందంలో పార్లమెంటు సభ్యులకు సభ్యత్వం

--నందా హామీ

న్యూఢిల్లీ, డిశంబరు 19: ప్లానింగు కమిషన్ క్రింద పని చేస్తున్న భూమి సంస్కర్త బృందాన్ని ప్రభుత్వం పునర్నిర్మిస్తుందని, అప్పుడు అందులో పార్లమెంటు సభ్యులను గూడా చేర్చుకుంటుందని ప్లానింగు మంత్రి శ్రీ నందా నేడు లోక్ సభలో ప్రకటించారు.

శ్రీ చింతామణి పాణిగ్రాహి అనే కమ్యూనిస్టు సభ్యుడు, ఈ భూమి సంస్కరణల వ్యవహారాన్ని సమీక్షించి పరిశీలించడానికి పార్లమెంటు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించాలని అధికార తీర్మానాన్ని ఒకదాన్ని ప్రతిపాదించారు. దానిమీద కొంతసేపు చర్చజరిగింది. చర్చలో శ్రీ కె. టి. కె. తంగమణి, శ్రీ పి. కె. వాసుదేవన్, శ్రీ డి. తిమ్మయ్య, శ్రీమతి రేణు చక్రవర్తి, శ్రీ

సంగీతం, నాటకం, నృత్యం సార్వజనీనం కావాలి

మ్యూజిక్ అకాడమీ సభలు ప్రారంభిస్తూ గవర్నరు సలహా

మద్రాస్, డిసెంబరు 20 : నృత్యం, నాటకం, సంగీతములను సార్వజనీనం చేయటానికి పూనుకోవాలని మ్యూజిక్ అకాడమీ మహాసభలను ప్రారంభిస్తూ గవర్నరు శ్రీ బిష్ణురాం మేధీ ప్రవీణులను కోరారు.

పద్మభూషణ్ బిరుదాంకితులు డి. యస్. బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షతన వహించి కర్నాటక సంగీత పుట్టు పూర్వోత్తరాలను ధీరతనిమండి నేటివరకు జరిగిన కృషిని సమీక్షించారు.

అకాడమీ సంగీతమునకు అమూల్యమైన సేవ చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపి సంగీత లక్షణమును తెలుసుకొనుట అవసరం అన్నారు.

మైలాపూర్ లోని పి. ఎస్. హైస్కూలు ఆవరణలో జరిగిన సభకు అనేకమంది విద్వాంసులు, సంగీత అభిమానులు వచ్చారు.

శ్రీమతులు విశాలాక్షి, హేమవతి ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైంది. అకాడమీ కార్యదర్శి శ్రీ కె. సౌందరరాజన్ సందేశములను చదివి వినిపించారు.

శ్రీ కసూరి శ్రీనివాసన్ అకాడమీ తరఫున గవర్నరుకు స్వాగతం చెప్పి అభినందన పత్రం సమర్పించారు.

"ఈ అకాడమీ 1927 లో మద్రాసులో జరిగిన కాంగ్రెసు మహాసభల సందర్భమున కళావిభాగంగా ఏర్పడింది. దినదినాభివృద్ధి అయి అకాడమీ ప్రస్తుతం సంగీత అధ్యాపక కళాశాలను, నయా పాఠశాలను, అపూర్వ కృతుల గానమునకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఇటీవల కార్యక్రమం విస్తృతమై అంతర్జాతీయ అనుబంధాలు కూడ ఏర్పడినాయి. భవన నిర్మాణం జరుగుతోంది. కచ్చేరి స్థానాయంత్రాల చెడిన తేకుండా విని ఆనందించటానికి విలైన ఆడిటోరియం ఏర్పాటు చేయాలని మా సంకల్పం. మా యీ కార్యక్రమాలన్నింటికీ రాజ్య పాలకుడుగా మీ సహాయ, సానుభూతి సంపూర్ణంగా లభించగలదని ఆశిస్తున్నాను" అని శ్రీ శ్రీనివాసన్ చెప్పారు.

జాతీయతను కాపాడాలి

తరువాత గవర్నరు మహాసభలను ఉద్దేశించి సృష్టికం, నాటకం సంగీతం ఏ కొద్దిమంది సొమ్ముగానో ఉండగూడదన్నారు.

"నాకు సంగీతం రాదు. అయినా ఆనందించగలను. ఒక మహా విద్వాంసుడు ఈ సభకు అధ్యక్షులుగ ఉండటం చాల గర్వించతగిన విషయం శ్రీ బాలసుబ్రహ్మణ్యం సంగీతంలో నిధి. సంగీత శాస్త్రం బాగా తెలిసినవారు కూడ. అందువలన సంగీతం భవిష్యత్తుకు ఏమి లోటు రాదని నా నమ్మకం. సంగీతం కొసం అనేక సంవత్సరాలుగ కృషి చేస్తున్నందుకు అకాడమికి నా అభినందనలు. దాస్యవిముక్తి జరిగిన స్వాతంత్ర్య పోరాటం రోజుల్లో ఈ సంస్థ ఆవిర్భవించినది నిజంగా సంతోషంగాను సంతృప్తిగాను వుంది.

కళలు, సంస్కృతులను జాతీయత వదిలించకుండా కాపాడటం అవసరం. అందుకు ఈ సంస్థ పాటుపడుతున్నది. అస్సాంకు ఒక సంగీత సంప్రదాయంవుంది. దానికి మూలపురుషుడు మహాపురుష శ్రీ శంకరదేవ వారు అస్సాంకు వైష్ణవ మతం ప్రసాదించటమే గాక అస్సాం కళలు, కవిత్వం పునరుద్ధరణకు తోడ్పడ్డారు.

మన సంగీతం భక్తిప్రధానమైనది. నాదబ్రహ్మం అంటారు. పామరస్వరం, విద్వత్కావ్యం పొందించటానికి సంగీతానికి మించిన సాధనం ఇంకొకటి లేదు. సంగీతం పవిత్రమైనదంటారు. మన శ్వాంతి ఇస్తుందంటారు. ఈనాడు జీవితంకోసం జరుగుతున్న స్పర్థలో మానవునిపై సంగీతం ప్రభావం వుండగలదని ఆశిస్తున్నాను." అని గవర్నరు చెప్పారు.

నాకు వి. రాఘవన్ వందనములర్పించిన తరువాత శ్రీ ముసిరి సుబ్రహ్మణ్యం అయ్యర్ ప్రతిపాదనపై శ్రీ బాలసుబ్రహ్మణ్యమును అధ్యక్షుడుగ ఎన్నుకున్నారు.

శ్రీయుతులు మహారాజపురం విశ్వనాథ అయ్యర్, ద్వారం వెంకటస్వామి నాయుడు, సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్, పి. సాంబమూర్తి, ముదిగొండన్ వెంకట్రామయ్యర్ నూతన అధ్యక్షులని అభినందించారు.

నాట్య, నేటి సంగీతాలలో తేడా

తరువాత శ్రీ బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షోపన్యాసంలో ఇట్లా చెప్పారు: "భరతుని నాట్యశాస్త్రంలో వర్ణించిన సంగీతానికి నేటి సంగీతానికి తేడా వుంది. నేటి సంగీతాన్ని ప్రాచీన సంగీతం పై అభివృద్ధి అనటానికి వీలు లేదు. ఆనాటి 'మార్గ' పద్ధతి సంగీతం ఖండించే. భారత, రామాయణములను మార్చివేయటంలో నే గానం చేశారు. జతులు, నేటి రాగాలకు మూలమని చెప్పవచ్చును. భరతుని కాలంలో రాగాలు లేవు. ఆతరువాత కళా సంగీతం వచ్చింది. మతంయందు బ్రహ్మతత్వ దేవిలో 'భక్తి పాటలు, ఉపాసన, రాగాలు, రాగాలను ఉపయోగించారు. చివరికి 'మధ్యం' మిగిలింది. 13 వ శతాబ్దంలో సంగీత రత్నాకరం వచ్చింది. అంతవరకు దేశంలోని సంగీతానికి ఆధారం ఒక్క వేదే. ఆ తరువాత ఉత్తరాది, దక్షిణాది సంగీతాలుగ విడిపోతూ వచ్చింది. నవీన కర్నాటక సంగీతం విజయనగరం పాలనలో ప్రారంభమైంది. దీనికి పురందరదాసు స్వరూపం ఇచ్చారు.

హిందూస్థానీ, కర్నాటక సంగీతమును పోజరులని చెప్పవచ్చు. ఆకాశవాణి జాతీయ కార్యక్రమం వలన కర్నాటక సంగీత విశేషాలను ఉత్తరాదివారు తెలుసుకోగలుగుతున్నారు. అల్లాగే మనం వారి 'గ్రుపదలను' వాడుకోవచ్చును. ఉత్తరాదివారు మన కృతులనుబోలిన కల్పిత సంగీతస్వరూపాన్ని పూనుకోవాలి.

పాశ్చాత్యసంగీతానికి మన సంగీతానికి సంబంధం లేదు. పాశ్చాత్యపద్ధతి మంచిదనేభావం సరియైనదికాదు. నూతన తీరులనుకూడా పండితులు సమర్థించటం అవసరం.

దేశంలోని సంగీతశాస్త్ర ప్రవీణులు ఒక సంఘంగా ఏర్పడటం అవసరం. సమకాలికులకు తెలుసుబాటుగా తోచిన నూతన పోకడలవలనగాని అభ్యుదయం రాదు!" అని శ్రీ బాలసుబ్రహ్మణ్యం చెప్పారు.

మహాసభలను పురస్కరించుకొని అకాడమీ ప్రత్యేక సంచికను ప్రచురించారు.

కుట్టు, అల్లిక ప్రదర్శనం

శ్రీ కామరాజు చే ప్రారంభం

మద్రాస్, డిసెంబరు 21 : ముఖ్యమంత్రి శ్రీ కామరాజు నిన్న పాయంత్రం వి. పి. హాలు ఆవరణలో కుట్టు, అల్లిక ప్రదర్శనమునకు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ ప్రదర్శనమును 'ఉమ' సంఘటనయంత్రాలను తయారుచేసే జె. ఇంజనీరింగ్ వర్క్సువారు ఏర్పాటుచేశారు.

ప్రార్థనానంతరం ప్రదర్శన సంఘం అధ్యక్షుడు శ్రీ శ్రీధర్ పదన్సులకు స్వాగతంఇస్తూ కుట్టు, అల్లిక ప్రాచీన కళావైభవాన్ని నిలబెట్టి ప్రోత్సహించటానికి తాము చేస్తున్న కార్యక్రమాన్ని వివరించారు.

కుట్టు, అల్లిక కళలను పోషించటానికిగాను జె. ఇంజనీరింగ్ కంపెనీ కుట్టు, అల్లిక నేర్పే పాఠశాలలను ఏర్పాటుచేసి, ప్రదర్శనములు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం 850 పాఠశాలలో 80 వేలమంది కుట్టు, అల్లికపని నేర్చుకుంటున్నారు. మొదటి ప్రదర్శనం 4 లక్షలమంది చూచారు. 8 వేల వస్తువులు ప్రదర్శనకు వచ్చాయి. రు 7 వేలు బహుమతులుగా ఇవ్వటం జరిగింది. ఇల్లాంటి ప్రదర్శనమును దేశంలోని ముఖ్యనగరాలన్నింటిలో ఏర్పాటు చేయదలచాం. ఈ ప్రదర్శనమునకు 4 వేల వస్తువులు వచ్చాయి. 8 వేల రూపాయల బహుమతులు ఇచ్చాం. ఈ ప్రదర్శనంలోకల్లా కుమారి రాజేశ్వరి కుట్టుపనిలో నైపుణ్యమును ప్రత్యేకంగా పేర్కొనవలసి వుంది. ఈ ప్రదర్శనం ఇక్కడ నుండి సింహళం, ఆ తరువాత బొంబాయి, ఢిల్లీ వెళుతుంది.

జె. ఇంజనీరింగ్ వర్క్సు ప్రస్తుతం నెలకు 20 వేల కుట్టు యంత్రాలను ఉత్పత్తిచేస్తున్నారు. మన ఈయంత్రాలకు మధ్య ప్రాచ్యం, దూరప్రాచ్య దేశాలలో నే గాక అమెరికా, కెనడా, ఇంగ్లాండు, బెల్జియం, హాలండ్, ఇటలీ మొదలైన దేశాలలో గిరాకీ వున్నదని తెలుపుటకు గర్విస్తున్నాం" అని శ్రీ శ్రీధర్ తెలియజేశారు.

శ్రీమతి తారాబరియన్ మాట్లాడుతూ పెద కుటుంబాలకు కుట్టు యంత్రాలు చాల ఉపయోగిస్తాయనీ, సహకార సంఘాల ద్వారా మధ్య తరగతి జనానికి కొంతి సరసమైన ధరకు ఈ యంత్రాలను సరఫరా చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ కామరాజు యంత్రాలను తయారుచేయుటకే గాక విదేశాలకు ఎగుమతిచేసి ధనం సంపాదించి పెడుతున్నందుకు 'ఉమ' సంస్థను అభినందించారు.

మద్రాస్, మైసూర్ ఆంధ్రప్రాంత ఎమ్మెల్యే శ్రీ తిలక్ రాజ్ మాల్ పాల్గొని ధనం బహుమతులు అందజేశారు. ముఖ్యమంత్రి. శ్రీమతి తారాబరియన్‌లకు 'ఉమ' కుట్టు యంత్రంతో తయారుచేసిన అల్లిక వస్తువులను బహూకరించారు.

ప్రదర్శనంలో 8 విభాగాలు వున్నాయి. మొదటి విభాగంలో ఉపయంత్రంతో కుట్టిన అనేక రకాలపిల్లల దుస్తులు, చోళీలు, పంజాబీ ఉడుపులు వున్నాయి. రెండవ విభాగంలో వివిధ రకాల టేబిల్ క్లాత్‌లు, కుషన్ కవర్లు చేతిపంచులు, బొమ్మలు వగైరాలను కూడవచ్చును. 3 వ విభాగంలో జాతీయ నాయకుల చిత్రాలు, ప్రకృతి సౌందర్యాన్ని మాపే చిత్రాలు వున్నాయి. ఇవే గాక ప్రదర్శనంలో కంపెనీ నిర్వహిస్తున్న పాఠశాల నమూనా, పిల్లల వినోదాలకు ఎర్పాటు చేశారు. 2 నూదులతో పనిచేసే కొత్తి జిగ్ జాగ్ యంత్రం కూడా వుంది.

ఇండియన్ బ్యాంకు సిబ్బంది సమ్మె విరమణ

మదురై, డిసెంబరు 20: ఇండియన్ బ్యాంకు సిబ్బంది 3 రోజులనుండి చేస్తున్న సమ్మెను విరమించారు. యజమానులు, పనివారల ప్రతినిధుల మధ్య సంప్రదింపుల ఫలితంగా రాజీకుదిరినట్లు అధికారి ఒకరు ప్రకటించారు. సోమవారంనుండి ఉద్యోగులు మామూలుగా పనిలోకి వస్తారు.

కేంద్రం నిర్ణయించిన ధాన్యం ధర సబబే

సుందరయ్య సమర్థన

10 ఎకరాల రైతులవద్ద సేకరణ కూడదని సూచన

హైదరాబాదు, డిసెంబరు 20 :— పదేకరాలుమించి మాగాణి భూములు కలిగివున్న పెద్దభూస్వాములవద్ద నుంచి ఎంటలో నూరింట పదివంతులు కేంద్రం నిర్ణయించిన ధరకు సేకరించి ప్రజలకు రూపాయికి రెండుశేరు చొప్పున అమ్మించాలని ప్రతిపక్షనాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య నేడు శాసనసభలో సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆహార విధానాన్ని తీవ్రంగా సమర్థిస్తూ ఈ శాఖకు కొందరు మంత్రి "భూస్వాముల మంత్రిగా" తమకు కన్పిస్తున్నారని చెప్పారు. కేంద్రం నిర్ణయించిన సేకరణధర న్యాయమైనదే నన్నారు.

ఆహారధరల విధానం చక్కబడాలంటే ధరలను అదుపుచేసి ఒక సమగ్రమైన పథకాన్ని రూపొందించాలని చెప్పారు. సేకరణజరిగితే కల్లోలం, తికమక, ఏర్పడగలవని కొందరు సభ్యులు చేసిన హెచ్చరికలు పరియైనవి గావన్నారు. ప్రస్తుత ఆహారధాన్యాలధరలకు జీతబత్తెములకు సంబంధం లేకుండు ఉన్నాదని శ్రీ సుందరయ్య అన్నారు.

శ్రీయుతులు ఎల్లమందా రెడ్డి, లుకలాపు లక్ష్మణదాసు, యం. సత్యనారాయణరాజు, దొడ్డా నరసయ్య, యం. వెంకయ్య, కె. సుబ్బారావు, జి. నరసింహమూర్తి, వావిలాల, ఎ. చిదంబర రెడ్డి, కోదండరామయ్య, జి. నాగేశ్వరరావు, రత్నసభాపతి, పి. యస్. అప్పారావు, కె. అప్పారావు, చర్చలో పాల్గొన్నారు. అందరూ ఉత్పత్తి దారులకు, వాడకం దారులకు, న్యాయంగా ఉండేధరలు నిర్ణయించాలని సూచించారు. చాలామంది నిపుణుల సంఘం వేయాలని కోరారు. పట్టణాలలో చౌకదుకాణాలు తెరవాలని మరికొందరు సూచించారు.

అడవుల సంరక్షణ

(1 వ పేజి తరువాయి)

పొందవలసి వుంటుందనీ, వ్యక్తుల స్వంత అడవులనుకూడా దేశక్షేమం దృష్ట్యా జాతీయం కాకుండా కాపాడాల్సిన అవసరం ఏర్పడిందనీ చెప్పారు. తెలంగాణాలో విద్యుచ్ఛక్తి సరఫరాకు ఆంధ్ర టారిఫ్‌ను వర్తింపజేయడానికి ఈ బిల్లు అనుమతిస్తుందని చెప్పారు.

ఈ ఉత్తర్వుల రైతులకు నష్టం కలగనివ్వరాదని శ్రీ ఎ. అక్కిరెడ్డి సూచించారు.

బొగ్గుకంట్రోలు ఉత్తర్వులూలంగా వ్యక్తులు ఎవరి అనుమతి లేకుండా 10 బస్తాల బొగ్గులు రవాణా చేసేందుకు వాక్కు కలిగివుంటారని మంత్రి చెప్పారు.

తరువాత సభను శ్రీ హనుమంతరావు వాయిదా వేశారు.

కర్నూలులో ఉర్దు ఉపాధ్యాయ శిక్షణాలయం

హైదరాబాదు, డిసెంబరు 20: కర్నూలులో ఉర్దు ఉపాధ్యాయుల శిక్షణాలయాన్ని నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పించిందని శాసనసభలో విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు చెప్పారు.

శాసనసభ సభ్యత్వానికి ప్రభుత్వ కంట్రాక్టర్లు అనర్హులు

లోకసభ నిర్ణయం: పరిశీలక సంఘం సిఫార్సు త్రోసివేత

న్యూఢిల్లీ, డిసెంబరు 20 : పార్లమెంటు, శాసనసభల ఎన్నికలలో అభ్యర్థులుగా పోటీ చేయడానికి ప్రభుత్వ కంట్రాక్టర్లు అర్హులు కాదని నేడు లోకసభ నిశ్చయించింది. కంట్రాక్టర్లకు కూడా ఎన్నికలలో పోటీ చేసే హక్కు, ఇవ్వాలనీ పరిశీలక సంఘం సూచించింది కాని లోకసభ ఇందుకు అంగీకరించలేదు.

నేటితో పార్లమెంటు ప్రస్తుతసమావేశం ఆఖరు అయింది. బడ్జెట్ సమావేశం 1959 ఫిబ్రవరి 9 వ ప్రారంభం కావుందని తెలుస్తోంది.

ప్రజాప్రతినిధ్యం చట్టం సవరణ బిల్లుపై నేడు ఉద్రేకపూరితమైన చర్చ జరిగింది. పార్లమెంటుకు, రాష్ట్రశాసన సభలకు పోటీచేసే హక్కును ప్రభుత్వ కంట్రాక్టర్లకుకూడా వర్తింపచేయాలని పరిశీలక సంఘం చేసిన సూచనను కమ్యూనిస్టుసభ్యులు, స్వతంత్ర సభ్యులు శ్రీ బరూచా, వి. వి. దాస్ గుప్తా తీవ్రంగా విమర్శించారు. ఈ సూచనను ఆమోదించడం లోకసభ సభకు లంచగొండితనాన్ని ఆహ్వానించడమేనని, ప్రభుత్వంలో కాంట్రాక్టు సంబంధం ఉన్నవారిని పోటీచేయనీయడంవల్ల ప్రజాస్వామ్యం కలుషితమై పోతుందనీ శ్రీ బరూచా అన్నారు.

ఈ బిల్లును ప్రతిపాదించిన న్యాయశాఖ మంత్రి శ్రీ వి. కె. సేన్ కూడా పరిశీలక సంఘ సూచనను సమర్థించలేదు. ప్రజాప్రాతినిధ్యచట్టం ప్రకారం కంట్రాక్టర్లు ఎన్నికలలో పోటీచేసే వీలులేదు. కాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలు విస్తృతం అవుతున్నందున ఆ నేకమందికి ప్రభుత్వంతో కాంట్రాక్టు సంబంధాలు ఉండడం తప్పదనీ, అందువల్ల వీరిని ఎన్నికలలో నిలబడడానికి అనర్హులనుగా చేయరాదనీ పరిశీలక సంఘం సూచించింది.

శ్రీ సేన్ మాట్లాడుతూ, ఈ సవరణను తాము తూర్చిందడంలేదనీ, కాని ఆహారధాన్యాల అమ్మకంవంటి విషయాలకు సంబంధించి ప్రభుత్వంతో కాంట్రాక్టు సంబంధంగల వేలాది మందిని ఎన్నికలలో పోటీకి అనర్హులుగా చేయాలని ప్రభుత్వం భావించడంలేదనీ అన్నారు. కాని సభ్యుల తెలివిన తీవ్ర అభిప్రాయాల్ల, పరిశీలక సంఘం కూర్పును రద్దుచేసే సవరణను తాము ఆమోదిస్తున్నామన్నారు. అంతే లోకసభ ఈ సవరణతో బిల్లును ఆమోదించింది. ఇప్పుడీ బిల్లును రాజ్యసభ పరిశీలిస్తుంది.

నేటి సమావేశంలో లోకసభ కాలుగు అనధికార బిల్లులను ఆమోదించి, ఒక బిల్లును సంయుక్త పరిశీలక సంఘానికి పంపింది. పార్లమెంటు సభ్యత్వానికి అనర్హతల లోలగింపు (సవరణ) బిల్లును, విదేశ ద్రవ్య నిబంధనల సవరణ బిల్లును, ప్రజాప్రాతినిధ్య చట్టసవరణబిల్లును, ఒరిస్సాలో తూకం, బరువుల బిల్లును లోకసభ ఆమోదించింది. కాస్ అండ్ వర్క్స్ ఎక్కౌంట్స్ బిల్లును సంయుక్త పరిశీలక సంఘానికి నివేదించింది.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానం సఫలం కావడానికి సంబంధించిన కొన్ని ప్రాథమిక విషయాలను నేడు లోకసభ చర్చించింది.

భారతదేశానికి 10 లక్షల టన్నుల చైనా బియ్యం

తక్కువధరకు దొరికే అవకాశం: కేంద్ర ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : అంతర్జాతీయధరకంటే తక్కువధరకు 10 లక్షటన్నుల బియ్యాన్ని భారతదేశానికి చైనా అమ్మజూపిందని ఇక్కడ అభిజ్ఞవర్గాలద్వారా తెలిసింది.

బియ్యానికి అంతర్జాతీయ మార్కెట్ లో ప్రస్తుతం టన్నుకు 36 పౌనులధర పలుకుతోంది. చైనా, టన్ను 33 పౌనులధరకే భారతదేశానికి బియ్యం అమ్మవచ్చునని తెలుస్తోంది.

మూడుసంవత్సరాలక్రితం టన్ను 32 పౌనులు చొప్పున బియ్యం కొనుగోలు చేయడానికి భారతదేశం బర్మాతో సంప్రదింపులు సాగించింది. ఆ తరువాత బియ్యంధర పెరిగిపోయింది.

చైనాలో ఈ సంవత్సరం పంట విపరీతంగా ఉన్నది. ఈ ఏడు ఆ దేశంలో 30 నుంచీ 35 కోట టన్నుల ఆహారధాన్యాలు పండగలవని అంచనా.

దేశంలో బియ్యం నిల్వలను సేకరించవలసిన ఆవశ్యకత దృష్ట్యా కేంద్రప్రభుత్వం, చైనా మానవను పరిశీలిస్తోంది. అయితే చైనా ప్రభుత్వంతో ఇంకా లాంఛనప్రాయంగా సంప్రదింపులు ప్రారంభించలేదు.

తెలుగులో మాట్లాడానని ఇంగ్లీషులో ప్రమాణం

హైదరాబాదు, డిసెంబరు 21:— శాసనసభా కార్యక్రమాలకు సంబంధించినంతవరకూ తాను తెలుగులోనే మాట్లాడడానికి ఒక ప్రమాణం చేసుకున్నట్లు రెవెన్యూమంత్రి శ్రీ కశెట్టి వెంకటరావు నిన్న ఎగువసభలో వెల్లడించారు.

అయితే ఈ విశేషాన్ని ఇంగ్లీషు భాషలో వెల్లడించారు.

ఒక సభ్యుడు ఇంగ్లీషులో ప్రశ్న వేసి సమాధానాన్ని ఇంగ్లీషులోనే ఇవ్వాలని సూచించగా రెవెన్యూ మంత్రి పైవిధంగా చెప్పారు. 1937 లోనే మద్రాసు శాసనసభలో తాను తెలుగులో మాట్లాడడానికి ప్రారంభించే శాసనసభకూడా మంత్రి చెప్పారు

"మరి ఇప్పుడు ఇదంతా ఇంగ్లీషులోనే చెప్పివేస్తున్నారేమిటి!" అని ఒక సభ్యుడు అడగగా, తన దృక్పథాన్ని తెలియజెప్తున్నానని, అవసరమయినప్పుడు ఇతరభాషలలో కూడా మాట్లాడడానికి తనకు అభ్యంతరం లేదనీ మంత్రి అన్నారు.

నౌకాబల వార్షిక దినోత్సవం

వైస్‌అడ్మిరల్ కటారివిందు

న్యూఢిల్లీ, డిసెంబరు 20: భారత నౌకాబలం వార్షిక దినోత్సవ సందర్భంలో నేడు నౌకా బలాధ్యక్షుడు వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి చేసిన విందుకు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ నెహ్రూ, రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రభృతులు హాజరైనారు.

అడ్మిరల్ కటారి, శ్రీమతి కటారి అతిథులకు స్వాగతమిచ్చారు. నౌకాబలం వాద్యబృందం గీతాలు ఆలాపించారు.

ప్రధాని శ్రీ నెహ్రూకు యోకోహామా మేయరుబహూకరించినదిపాన్పు ఈ విందులో ప్రదర్శించారు. ఇది కాయితో తయారుచేసినది. నౌకాబలం పతాక నాక 'మైనూరు' జూలై, ఆగస్టు నెలలో జపాన్ దర్శించినప్పుడు ఈ దిపాన్ని భారతదేశానికి పంపడం జరిగింది. జపానీసు భాషలో దాని మీద ఇలా వ్రాసివున్నది: "ప్రపంచ ప్రజలు స్నేహపూరితమైన సహకారంతో శాంతంగా కలిసిమెలసి జీవించక తప్పదు."

నౌకాబల వార్షిక దినోత్సవాలు రేపు సమాప్తం అవుతవి.

ఆంధ్ర 6 వికెట్లకు 89

మద్రాసు, డిసెంబరు 21: మద్రాసులో రన్‌త్రోఫీ క్రికెట్ పోటీల్లో రెండవరోజు నేడు టి వికెట్లకు ఆంధ్ర జట్టు 6 వికెట్లకు 89 పరుగులు చేశారు.

మద్రాసుజట్టు లంచ్ వేళకు 80 నిమిషాలు ముందుగా 6 వికెట్లకు 406 పరుగులు చేసి మొదటి ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు.

'అట్లాస్' ప్రయోగం: రష్యా అభినందనలు

స్పుత్నిక్‌లతో పోగలదని అభిప్రాయం

మాస్కో, డిసెంబరు 21 : సోవియట్ అంతరిక్ష విజ్ఞాన వేత్త ఆచార్య సెదోవ్, నాలుగు టన్నుల 'అట్లాస్' ఉపగ్రహాన్ని ప్రయోగించిన అమెరికా శాస్త్రవేత్తలకు తన అభినందనలు తెలియజేశారు.

అయితే, బరువులోగానీ, గమనంలోగానీ, మన్నికలోగానీ, అంతరిక్షంలోకి వెళ్ళిన ఎత్తును పురస్కరించుకునిగానీ రష్యా ప్రయోగించిన మూడు స్పుత్నిక్‌లతో 'అట్లాస్' సరితూగదని ఆచార్య సెదోవ్ చెప్పారు. ఈ విషయంలో 'అట్లాస్' కంటే మొదటి 'స్పుత్నిక్' మేలురకమయిన దన్నారు.

అమెరికా శాస్త్రపరిశోధకులు, శ్రీ ఐసెన్ హోవర్ పంపేశాన్ని 'అట్లాస్' కు ప్రసారం చేశారనీ, ఆ సందేశాన్ని 'అట్లాస్' ప్రతి ప్రసారం చేసినదనీ, వాషింగ్టన్‌వార్త. భూప్రదక్షిణం చేసే కృత్రిమగ్రహంతో ప్రసారప్రతి ప్రసార సౌకర్యాలను కలగజేసే కృషి సానుకూలమయినదని అమెరికా రక్షణశాఖ ప్రకటించింది. అయితే ఈప్రసారాలన్నీ (రేడియో టెలిగ్రాఫ్ కోడ్) సంకేతరూపంలో సాగుతున్నాయి. కాలిఫోర్నియాలోని ఒక పరిశోధనాలయంనుంచి వివిధసందేశాలను పంపి, అట్లాస్ నేత వాటిని ప్రతిప్రసారం చేయించడానికి వీరు ఇంకా కృషి చేస్తారు.

హనుమాన్ జంక్షనులో పశువుల సంత

ఏలూరు, డిసెంబరు 19 : పశ్చిమగోదావరిజిల్లాలోని హనుమాన్ జంక్షనులో ఇటీవల శ్రీ కృష్ణపాగోపాల్ పశువుల సంత ప్రారంభమైంది.

ఈసంత ప్రతిబుధవారంజరుగుతుంది. చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన పశువులనే కాక, దూరప్రాంతాలకు చెందిన పశువులనుకూడా సంతకు తెస్తున్నారు.

న్యాయ సంఘ పునర్నిర్మాణం

టి.ఎల్. వెంకట్రామయ్యర్ అధ్యక్షులుగా నియామకం

న్యూఢిల్లీ, డిసెంబరు 20: చట్టాల సవరణ కొనసాగించే నిమిత్తం భారత ప్రభుత్వం న్యాయసంఘాన్ని పునర్నిర్మించినది. ఈ సంఘం మూడు సంవత్సరాలపాటు పనిచేస్తుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పదవినుంచి విరమించుకొన్న శ్రీ టి. ఎల్. వెంకటరామయ్యర్ అధ్యక్షులుగా నియమితులైనారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా కాని, హైకోర్టు న్యాయమూర్తులుగా కాని పనిచేసి ఉద్యోగంనుంచి విరమించుకొన్న ఇద్దరిని ఎల్ల వేళలా పనిచేసే సభ్యులుగా నియమిస్తారు. ప్రముఖ న్యాయవాదులు ఇద్దరిని కొన్ని వేళలలో మాత్రం పనిచేసే సభ్యులుగా నియమించడం జరుగుతుంది. భారత ప్రభుత్వ న్యాయశాఖ శాసన విభాగం కార్యదర్శి శ్రీ రాజగోపాల్ అధికారసభ్యులుగా ఉంటారు.

మంత్రులపర్యటన కార్యక్రమాలు

హైదరాబాదు, డిసెంబరు 20: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 26 వ తేదీ సాయంత్రం విమానంలో బయలుదేరి విశాఖపట్టణం వెళతారు. వారు నిడదవోలు, తెనాలి, విజయవాడ, బందరు, మంగళగిరి, గుంటూరు పట్టణాలను, నాగార్జున సాగరం డామ్ నిర్మాణాన్ని సందర్శించి, జనవరి 1 వ తేదీన ఇక్కడకు తిరిగివస్తారు.

ఆర్థికమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి 22 వ తేదీన విమానంలో బయలుదేరి మద్రాసువెళతారు. అక్కడనుంచి నాలేరు వెళతారు, వారు శ్రీకాకుళం, విశాఖపట్టణం, ఏలూరు, గుంటూరు, తాడేపల్లిగూడెలను సందర్శించి జనవరి 3 వ తేదీన ఇక్కడకు తిరిగి వస్తారు.

శిల్ప కళాఖండముల సేకరణ

న్యూఢిల్లీ, నేషనల్ మ్యూజియం అడ్వైజరీ కమిటీవారు హైదరాబాదు స్టేట్ మ్యూజియంలో 1959 జనవరి 8, 9, 10 తేదీలలో సమావేశమై 1857 నాటి ముందుకాలమునకు చెందిన చిత్రలేఖనములు, శిల్పములు లిఖితములు మొదలగు శిల్పకళాఖండములను మరియు ఇతర శిల్పకళాఖండములను, చేతివనివస్తువులను, పరీక్షించి, ఎన్నుకొని, క్రయము చేయుదురు. అట్టి పురాతన శిల్పఖండములు, చేతివనివస్తువులు యివ్వగోరువారు, ఈ క్రింది సంతకముదారునకు తమవద్ద గల వస్తువుల పూర్తి పట్టియు, వాని వివరములను, వాటి విలువలను ఒక్కొక్కదానికి సమగ్రముగా తెలుపుచూ, 1958 డిసెంబరు 27 వ తేదీనాటికి మించకుండా తెలియపర్చకోరదగినది. విక్రయమునకు యివ్వదలచినవారు మాత్రం, అట్టి వస్తువులను, క్యూరేటర్, స్టేట్ మ్యూజియం, హైదరాబాద్ వారికి (క్రింది సంతకముదారుకు కాదు) పోస్టుద్వారా లేక తమ ప్రతినిధిద్వారా, లేక మరేవిధముగానైననూ తమ స్వంత జవాబుదారీమీద 1958 డిసెంబరు 31 వ తేదీకి మించకుండా పంపవలెను. వీనిని కమిటీవారి సమావేశమునకుకూడా స్వయముగా తీసికొని రావచ్చును.

పెక్రటరీ,
నేషనల్ మ్యూజియం, జన్‌పథ్, న్యూఢిల్లీ.

DA-480 (1)

ఆంధ్రప్రదేశ సంగీత నృత్య నాటకోత్సవములు-1959.

అ. భా. పా. ప్రదర్శన సంఘం, ఆం. ప్ర. సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ నాట్యసంఘం (థియేటర్ సెంటర్) నిర్వహణలో—

1959 జనవరి 2 నుంచి ఫిబ్రవరి 7 వరకు

ఎగ్జిబిషన్ థియేటర్, హైదరాబాదులో జరుగును.

ఇందులో—పృథ్వీ థియేటర్స్ (బొంబాయి) నాటకములు; లిటిల్ బాలే (బొంబాయి) నృత్యనాటికలు; కమలా లక్ష్మణ్ భరతనాట్యం; ఆలత్తూర్ సోదరులు, ప్రజానందీ జోషీ సంగీతము.

ఇంకా—(ప్రముఖకళాకారుల ప్రదర్శనలు, సంగీతం, కూచిపూడినాట్యం. నాటక నాటికల పోటీలు.

పోటీలకు డిశంబరు 25 లోగా దరఖాస్తులు చేరాలి.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు ప్రత్యేక సహకారము.

ప్రవేశ రుసుం : సీజన్ (అన్ని రోజులకు)—
రూ. 50, 30, 20, 10.
ప్రతిరోజుకు : రూ. 10, 5, 3, 2, 1.

టిక్కెట్లు దొరుకు స్థలాలు:
1. ఎగ్జిబిషన్ థియేటర్, హైదరాబాదు, ఫోన్ 4553.
2. ఆంధ్రప్రదేశ నాట్యసంఘం, కింగ్స్‌వే. సికింద్రాబాదు, ఫోన్ 6284.

★ పబ్లిక్ మీటింగులలో ★ పెళ్లిళ్లలో
★ నాటకములు, పండుగలలో పెట్టుకొండి

త్రివర్ణమంతటా పేరుగాంచిన ఆర్‌సిఎ పబ్లిక్ ఎడ్రస్ సిస్టమ్సులో 20, 25, 30, 50, 70 మరియు 120 వాట్ల అవేట్ పుట్‌లో ఎన్ కరెంటు లేక బ్యాటరీమీద నడిచేసే ఆంప్లిఫైయర్లు కలవు. ఆర్‌సిఎ ఏరో-డైనమిక్ మైక్రోఫోన్లు మరియు 25 వాట్ల పీకరు యూనిట్లు మరియు హారన్లు కలవు. ఆర్‌సిఎ పబ్లిక్

క్రీడారంగం

కృపాల్ సింగ్ 114

ఆంధ్రతో రన్‌జీ క్రికెట్ పోటీలో

మద్రాసు 5 వికెట్లకు 303

మద్రాసు, డిసెంబరు 20 : రన్‌జీ ట్రోఫీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ దక్షిణమండలం లీగ్‌లో నేడు ఇక్కడి కార్పొరేషన్ స్టేడియంలో ఆంధ్రతో ప్రారంభమైన పోటీలో మద్రాసుజట్టు ఆట ముగిసేవేళకు 5 వికెట్లకు 303 పరుగులు చేశారు. ఎ. జి. కృపాల్ సింగ్ 114 పరుగులు చేశారు.

కృపాల్ సింగ్ చాలా పదునంగా బాట్ చేశారు. మూడవ వికెట్‌కు కె. సి. పటేల్‌తో కలిసి 111 పరుగులు, నాలుగవ వికెట్‌కు పి.డి. గోపీనాథ్‌తో కలిసి 127 పరుగులు చేశారు.

మద్రాసు కాప్టన్ గోపీనాథ్ టాస్ గెలిచి, మొదట బాట్ చేయడానికి నిశ్చయించారు. మొదట్లో పరిస్థితి మద్రాసుకు అంత అనుకూలంగా లేదు. 48 పరుగులకు రెండువికెట్లు పడిపోయినవి. కాని తరువాత పరుగులు పటేల్, కృపాల్, గోపీనాథ్ సమర్థంగా బాట్ చేశారు.

ఆంధ్ర ఆటగాళ్ళు బాగానే బాల్ చేశారు. కాని ఫీల్డింగుమాత్రం అసంతృప్తికరంగా ఉన్నది. వికెట్ కీపర్ కాయిత కాలికి దెబ్బతగిలినది. ఆయన స్థానంలో గోపన్న వికెట్ కీపర్‌గా ఉన్నారు. తరువాత ఫీల్డ్ చేసేటప్పుడు కాప్టన్ శాస్త్రిరావుచేతికి దెబ్బతగిలినది.

స్కోరు వివరాలు :

మద్రాసు మొదటి ఇన్నింగ్సు—

కె. సి. పటేల్ (జి. ఎస్. ఎన్. రాజు)	78
ఆర్. చిన్నదొరై (రామారావు)	9
ఎ. ఆర్. శ్రీధర్ (భాస్కర్)	7
ఎ. జి. కృపాల్ సింగ్ (బి. ఆర్. పటేల్)	114
పి. డి. గోపీనాథ్ (బాట్ అవుటు)	68
ఎమ్. బాలకృష్ణన్ (పటేల్)	4
ఆర్. రాఘవన్ (బాట్ అవుటు)	8
ఎక్స్‌ట్రా	25
మొత్తం 5 వికెట్లకు	303

వికెట్లు పడ్డమైన దశ : 1.35, 2.48 3.159, 4.286, 5.292.

బౌలింగ్ వివరాలు :

ఎస్. పి. కుమార్	26-5-77-0
పజీరుద్దీన్	18-2-88-0
భాస్కర్	22-6-49-1
ఎస్. రామారావు	5-0-10-1
బి. ఆర్. పటేల్	16-3-47-2
జి. ఎస్. ఎన్. రాజు	11-1-51-1
కె. జి. కె. యాదేంద్ర	2-0-11-0

హర్జీ విజయం

కలకత్తా, డిసెంబరు 20 : చంద్రా మూరీ (భారతదేశం) ఈ వేళ ప్రపంచ అమెచ్యూర్ స్నూకర్ ఛాంపియన్‌షిప్ గెలుపొందారు. ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో హర్జీ 7-2 ఫ్రేమ్సు తో మూలా ఛాంపియన్ విల్ ఫ్రెడ్ ఆక్లియల్‌ను ఓడించారు.

స్కోరు 15-90, 71-33, 82-40, 21-100, 62-57, 114-7, 85-22, 46-20, 60-24.

అధికారికత్వా ప్రపంచ అమెచ్యూర్ స్నూకర్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించడం ఇదే మొదటి పర్యాయం.

స్వరంజిత్ సింగ్ 61

జలంధర్, డిసెంబరు 20: రన్‌జీ ట్రోఫీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ ఉత్తర మండలం లీగ్‌లో రైల్వేలతో పోటీలో రెండోరోజు నేడు ఆటముగిసే వేళకు పంజాబ్‌జట్టు రెండవ ఇన్నింగ్సులో 8 వికెట్లకు 162 పరుగులు చేశారు. ఈ పోటీలో పంజాబ్‌జట్టు వీగిపోయేస్థితి ఏర్పడినది.

స్కోరు వివరాలు :

పంజాబ్ మొదటి ఇన్నింగ్సు—81. రైల్వేలజట్టు—8 వికెట్లకు 208 పరుగులు చేసి మొదటి ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు. పంజాబ్ రెండవ ఇన్నింగ్సు 8 వికెట్లకు 162 (హరిపాల్ 26, స్వరంజిత్ సింగ్ 61, భాడ్కర్ 54 పరుగులకు 3, సుదన్ మెహరా 42 పరుగులకు 4).

జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్

జంషెడ్‌పూర్, డిసెంబరు 16: ఈ సీడాది జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్స్ జంషెడ్‌పూర్‌లో డిసెంబరు 28 నుంచి జనవరి 1 వ తేదీవరకు జరుగుతవి. బీహార్ ముఖ్యమంత్రి డాక్టర్ శ్రీకృష్ణసిన్హా ప్రారంభోత్సవం చేస్తారు.

పురుషులు, స్త్రీలు, జూనియర్స్ పోటీలలో పాల్గొనడానికి ఇంతవరకు పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మద్రాసు, కేరళ, ఢిల్లీ, బొంబాయి, రాజస్థాన్, గుజరాత్, మధ్య ప్రదేశ్, హిమాచల ప్రదేశ్, పర్వీసెస్, రైల్వేస్ జట్టులనుంచి దరఖాస్తులు చేరినవి.

మైసూర్ 3 వికెట్లకు 304

మైసూర్, డిసెంబరు 20: రన్‌జీ ట్రోఫీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ దక్షిణ మండలం లీగ్‌లో హైదరాబాదు, మైసూరు జట్లకు నేడు ఇక్కడ పోటీ ప్రారంభమైనది. మొదట బాట్ చేయ ప్రారంభించిన మైసూరుజట్టు ఆట ముగిసే వేళకు 3 వికెట్లకు 304 పరుగులు చేశారు. ఓపెనింగ్ బాట్స్‌మన్ రంగరాజ్ 135 పరుగులు చేశారు. కృష్ణస్వామి 83 పరుగులతో ఇంకా బాట్ చేస్తున్నారు. బాజరెత్ 32, సుబ్బు 33 పరుగులు చేశారు.

హైదరాబాదు ఆటగాళ్లు బౌలింగు, ఫీల్డింగుకూడా సంతృప్తికరంగా లేవు.

దక్షిణాఫ్రికా మాండ్ గెలుపు

బెంగుళూరు, డిసెంబరు 20: అంతర సర్వీసెస్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు నేడు ఇక్కడ సమాప్తమైనవి. దక్షిణ కమాండుజట్టు 93-52 పాయింట్లుతో విమాన దళాన్ని ఓడించి, ఈ ఏడాదికూడా ఛాంపియన్‌షిప్ గెలుపొందారు.

సాబర్స్ 161 నాట్ అవుట్

బాగపూర్, డిసెంబరు 20: విశ్వవిద్యాలయాల జట్టుతో నేడు ఇక్కడ ప్రారంభమైన క్రికెట్ పోటీలో వెస్ట్ ఇండీస్ జట్టు ఆట ముగిసే వేళకు 4 వికెట్లకు 368 పరుగులు చేశారు. ఓపెనింగ్ బాట్స్‌మన్ హంట్, సాబర్స్ యథేచ్ఛగా పరుగులు చేశారు. ఉభయులు కలిసి మూడవవికెట్‌కు 300 నిముషాలలో 266 పరుగులు చేశారు. హంట్ 187 పరుగులకు అవుటుఅయ్యారు. సాబర్స్ 161 పరుగులతో ఇంకా బాట్ చేస్తున్నారు. రెండు 'సిక్సెస్', 18 'ఫోర్స్' స్కోరు చేశారు.

స్కోరు వివరాలు : వెస్ట్ ఇండీస్ మొదటి ఇన్నింగ్సు-హంట్ 187, కన్హాయ్ 48, కాన్రెగజ్ 0, సాబర్స్ నాట్ అవుటు 161, స్మిత్ 12, సాలమన్ నాట్ అవుటు 6, ఎక్స్‌ట్రా 9. మొత్తం 4 వికెట్లకు 368. విశ్వవిద్యాలయాల జాబితాలో జేకాయ్ 88 పరుగులకు ఒక వికెట్, దీపక్ దాస్‌గుప్తా (125) 3 తీసుకొన్నారు.

రాయప్పన్ విజయం

మద్రాసు, డిసెంబరు 21: రాజరత్నం స్టేడియమ్‌లో జరుగుతున్న రాష్ట్ర బాలికల వ్యాయామ క్రీడల పోటీలు విన్న సమాచారమైనవి. హెడ్ కౌన్‌స్టబుల్ రాయప్పన్ (దక్షిణ రేంజ్) ఈ ఏడాదికూడా ఇండివిడ్యువల్ ఛాంపియన్‌షిప్ గెలుపొందారు. రాయప్పన్ ఈ అయిదు సంవత్సరాలలోను వాలుగుపర్యాయాలు ఈ ఛాంపియన్‌షిప్ గెలుపొందారు.

దక్షిణ రేంజ్ బృందం (235 పాయింట్లు) ఈ ఏడాదికూడా ఎథెటిక్స్ ఛాంపియన్‌షిప్ గెలుపొందారు. 88 పాయింట్లతో ఆల్ రౌండ్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీకూడా గెలుపొందారు.

బహుమతి ప్రదాన సందర్భంలో జరిగిన సభకు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ అధ్యక్షత వహించారు. పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ పద్మిణి శ్రీమతి బాలకృష్ణమెట్టి బహుమతులు పంచిపెట్టారు.

మాక్లోడ్‌గంజ్ 104

లాహోర్ (పాకిస్థానియా) డిసెంబరు 20: ఎమ్. సి. సి. జట్టుకు, కంబైన్డ్ జట్టుకు ఇక్కడ జరిగిన క్రికెట్ పోటీ ఈ వేళ డ్రా అయినది.

స్కోరు వివరాలు : ఎమ్. సి. సి. 9 వికెట్లకు 384 పరుగులుచేసి మొదటి ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు. కంబైన్డ్ జట్టు మొదటి ఇన్నింగ్సు-బర్క్ 22, మాక్లోడ్ 104, ఓనీల్ 20, హాక్స్ (రన్ అవుటు) 80, ఫీల్ పాట్ 20. వాల్డన్ (బాట్ అవుటు) 27 (బౌయిన్ 0, రిఛర్డ్‌సన్ 0, కాలి 9, హాల్ 0, మెక్‌గ్రెగర్ (గాయపడి ఆడలేదు). ఎక్స్‌ట్రా 9. మొత్తం 241, లోడర్ (20) ఒక వికెట్. ట్రూమన్ (44)3, టెప్సన్ (60)3, మార్టిమార్ (50) ఒకటి, కాడీ (17) ఒకటి తీసుకొన్నారు.

ఎమ్. సి. సి. రెండవ ఇన్నింగ్సు. మిల్స్ 15, బాట్సన్ 42, గ్రాబ్ 52 డెక్ 8, కాడీ (బాట్ అవుటు) 24. స్వెట్మన్ (బాట్ అవుటు) 16. ఎక్స్‌ట్రా 5. మొత్తం 4 వికెట్లకు 162. రిఛర్డ్‌సన్ (51) 2 వికెట్లు, బర్క్ (35) ఒకటి, ఓనీల్ (19) ఒకటి తీసుకొన్నారు.

తణుకు వైద్యశాల

భవనాల శంకుస్థాపన

తణుకు, డిసెంబరు 18: తుళ్ళూరి వెంకటరమణమ్మ స్మారక వైద్యశాలాభివృద్ధికి కేంద్రప్రభుత్వ ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ పి. డి. కర్మార్కర్ ఈ నెల 28 వ శంకుస్థాపన జరుపుతారనీ, సభకు ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి అధ్యక్షత వహిస్తారనీ, శ్రీ ప్రసాద్ తెలియపరుస్తున్నారు.

కృష్ణమాచారి వస్తున్నారా?

లోక్‌సభలో సభ్యుని ప్రశ్న

న్యూఢిల్లీ, డిసెంబరు 20: మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి లోక్‌సభకు వస్తున్నదీ, లేనిదీ అక్కడున్న సభ్యునికి తెలియని సంఘటన నేడు వెల్లడి అయింది.

పార్లమెంటు సంఘం తెలిపినవారికి లోక్‌సభ కేలవు మంజూరుచేసున్న సందర్భంలో స్వతంత్ర సభ్యుడు శ్రీ యస్. యం. బెన్నీలేచి, శ్రీ కృష్ణమాచారి కేలవు పెట్టినా ఆయన పేరు ఈ సంఘంజాబితాలో కనిపించలేదన్నారు. శ్రీ కృష్ణమాచారి ఎక్కడున్నారని ఆయన సభాపతిని ప్రశ్నించారు.

"బహుశః ఆయనవస్తూ, పనులూ ఉండవచ్చు. ఆయన కేలవు అడగలేదు" అని సభాపతి సమాధానం ఇచ్చారు.

అణుశక్తితో నడిచే రాకెట్ ఇంజన్

వాషింగన్, డిసెంబరు 19: అణుశక్తితో నడిచే రాకెట్ ఇంజన్‌ను పోర్టియోట్ యూనియన్‌ను పరీక్షించడం జరిగినదని 'మిస్సైల్స్, రాకెట్స్' పత్రిక నేడు ప్రకటించినది. ఇది విమానాలకు అమర్చడానికి తగినదని 50,000 పౌండ్ల శక్తి (థ్రస్ట్) కలిగినదని ఆ పత్రిక వివరించినది.

5000, పౌండ్ల శక్తి మాత్రమే కలిగిన రాకెట్ ఇంజన్‌ను అమెరికా వచ్చే నెలలో మొదటిసారి పరీక్షించనున్నదని, అయితే విమానాలకు అమర్చడగినది కాదని ఆ పత్రిక సూచించినది.

ఆంధ్రలో శాంతి భద్రతలు

కమ్యూనిస్టుల ఆరోపణలపై ఆర్థికమంత్రి విమర్శ

హైదరాబాదు, డిసెంబరు 19: శాసనసభలో ప్రజాసామాన్యంలో భయాందోళనలు పుట్టుకు పోయి పరిస్థితి భావాన్ని కల్పి పుచ్చి ప్రజలద్వారా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలిలో కమ్యూనిస్టులు ఇక్కడ శాంతి భద్రతలు సరిగా చాయన్న సమాధానం లేదనీ రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి నేడు ఎగువ సభలో అనుబంధపు డిమాండ్లపై సంబంధించిన ఖర్చుల బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

కమ్యూనిస్టుపక్ష ఉపనాయకుడు శ్రీ కె. వెంకయ్య అంతకుముందు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ హత్యలు జరుగుతున్నాయంటూ అందుకుదాహరణగా మధిర, కర్నూలు, ప్రాంతాలలో ఇద్దరు కమ్యూనిస్టుల హత్య విషయం ప్రస్తావించారు. వీటిని నిరోధించడానికి ప్రభుత్వం ఎట్టి చర్యలూ తీసుకోవటం లేదన్నారు.

ఆర్థికమంత్రి ఈ ఆరోపణలను ఖండిస్తూ బ్రిటన్, చైనా, రష్యాలలో వలెనే ఇక్కడకూడా హత్యలు జరుగుతున్నాయే గాని వేరే రాజకీయ స్వభావం ఏమీ లేదన్నారు. అవేవో వ్యక్తిగత తగవులవల్లనే హత్యలు జరుగుతున్నవన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు సవ్యంగానే ఉన్నవనీ, న్యాయవిచారణలో ఎట్టి జోక్యం పెట్టకోవటం లేదనీ చెప్పారు. ఒక రాష్ట్రంలో న్యాయస్థానాలలో పేరరులపై అభియోగాలు దాఖలుచేసి తిరిగి చివర నిముషంలోకూడా ఉపసంహరించుకోవడం జరుగుతోందని ఇక్కడ అటువంటి పనులు చెయ్యటంలేదని అన్నారు.

శ్రీ సిద్ధారెడ్డి ప్రసంగిస్తూ మధిర హత్యతో కాంగ్రెసుకేమీ సంబంధం లేదన్నారు. చనిపోయినవ్యక్తి కమ్యూనిస్టు అయితే కావచ్చు; కాని తిగాదా భూమికి సంబంధించిన దన్నారు.

ఉప్పు ఉత్పత్తి దారులకు సహాయం

సలహాసంస్థ సిఫార్సు

విశాఖపట్నం, డిసెంబరు 16: విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో ఇటీవలి వరదలకు బాగా దెబ్బతిన్న చిన్న కారు ఉప్పు ఉత్పత్తిదారులకు గ్రాంటు రూపేణా తక్షణసహాయం అందజేయాల్సిందిగా కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఉప్పు విచారణ సలహాసంస్థ (అంధ్రప్రాంతి) నిశ్చయించింది. సంస్థ అధ్యక్షులు శ్రీ ఆర్. యస్. వాసుదేవ అధ్యక్షత వహించారు.

చర్చలను శ్రీ యం. కె. ఘటక్ (డిప్యూటీపాల్ కమీషనరు ముద్రాసు) ప్రారంభిస్తూ ఉప్పు అభివృద్ధి పనులను సమీక్షించారు. ఫ్యాక్టరీలలో తక్కువ మరమ్మత్తులు "ఉప్పుపెట్టు విధి"నుంచి తీసి జరిపించాలని సమావేశం నిశ్చయించింది. ప్రధానమైన గట్ల నిర్మాణాన్ని గూర్చిన అత్యవసర పనులను ఆమోదించారు. కేంద్రసలహాసంస్థ ఢిల్లీలో ఈ నెల 29 వ సమావేశమైనప్పుడు వారి ఆమోదం తీసుకుని సహాయకార్యక్రమాలు ప్రారంభిస్తారు.

బీమవరంలో బ్యాంకు సిబ్బంది సమ్మె

భీమవరం, డిసెంబరు 20: ఇండియన్ బ్యాంకు సిబ్బంది నిన్నటినుంచి సమ్మె కట్టారు. ఏజంటు, అకౌంటెంటు మాత్రం పనిచేస్తున్నారు.

వాగ్గేయకారులపై రేడియో ప్రసారాలు

సలహాసంఘం సూచన

మద్రాసు, డిసెంబరు 19: సుప్రసిద్ధ వాగ్గేయకారులైన త్యాగరాజ, అన్నమాచార్య క్షేత్రజ్ఞుల జీవిత విశేషాలు గురించి సంగీత రూపకాలు ముందు తెలుగులో ప్రసారం చేయించి అటుపిమ్మట తక్కిన భాషలలో ప్రసారంచేసేవిషయం ఆలోచించాలని విజయవాడ, హైదరాబాదు ఆకాశవాణి కేంద్రాల సంయుక్త కార్యక్రమ సలహా సంఘంవారు హైదరాబాదులో యీ నెల 17 వ తేదీన సమావేశంలో సూచించారు. పారంగపాణి, సభాపతి అయ్యరి జీవిత విశేషాలు గురించి సంగీత సంచికా కార్యక్రమాలు ప్రసారం చేయాలని కూడా యీ సంఘంవారు సూచించారు.

హైదరాబాదు ఆకాశవాణి కేంద్ర డైరెక్టరు శ్రీ జి. పి. ఎస్. నాయర్, అధ్యక్షత వహించారు. హాజరైన సభ్యులలో ఆచార్య విన్నా అప్పారావు, శ్రీ పప్పూరి రామాచార్యులు, శ్రీ వేముల హనుమన్న, శ్రీమతి హేమలతా దేవి ఆనందరావు, శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ, పండిట్ వంశీధర విద్యాలంకార్, శ్రీ మాధవరావు అశ్వారీ, శ్రీ దివాకర కృష్ణశాస్త్రులు ఉన్నారు. విజయవాడ కేంద్ర అసిస్టెంటు స్టేషను డైరెక్టరు, శ్రీ పి. శంకరన్, తెలుగు, హిందీ భాషల్లో ఉచ్చారణాదిక వ్యవహారాల ప్రాయోగికులు (విజయవాడ, హైదరాబాదు)-కేంద్రాల రెండింటినుంచీకూడా హాజరైనారు. ఆహ్వానం మీద ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖ డైరెక్టరు శ్రీ ఎం. నరసింగరావుకూడా వచ్చారు.

భక్తిరంజని కార్యక్రమాలు, బాగానే వున్నాయి కాని ఋతువుల ప్రకారం ప్రత్యేకమైన పాటలున్ను, కొంత వైవిధ్యమున్ను, యీ కార్యక్రమాల్లో చేర్చాలన్నారు.

మహిళల, బాలల కార్యక్రమాలు గురించి కూడా చాలా చర్చ జరిగింది. మహిళల కార్యక్రమాలలో ఒకటి ప్రసారానికి వలెనే ఆదివారాలు కాకుండా వారాల్లో ఉండవచ్చునని, మధ్యాహ్నం 12-30 గంటలకు నిర్వహించవచ్చునని అధ్యక్షులు సూచించారు.

దసరా పండుగ కాలంలో ప్రసారమైన హరికథా, సప్తాహ కార్యక్రమాలు మెచ్చుకున్నారు. త్యాగరాజు, తిరిగోండల వెంకమ్మ వందవారోగాదానిలో గురించి తెలుగులో హరికథలు చెప్పించాలని, ఇవి నిపుణులైన విద్వాంసులచేత బ్రాయించాలని సూచించారు.

గత సమావేశం తరువాత ప్రసారమైన కార్యక్రమాలు సమీక్షించారు. అధ్యక్షుడు నవంబరు ఒకటవ తేదీనుంచి 10 వ తేదీవరకు జరిగిన రేడియో సంగీత సమ్మేళనంలో దేశంలోఉన్న ఉభయ సంగీత పద్ధతుల్లోను ప్రధానులైన సంగీత విద్వాంసులకి ప్రాముఖ్యం ఇచ్చారు కన్నారు. దక్షిణ భారతంలో ఉన్న వివిధ ఆకాశవాణి కేంద్రాలమధ్య కర్ణాటక సంగీత కార్యక్రమాలు విభజించడంవల్ల సానికంగా ప్రేక్షకులు రాలేదు. హైదరాబాదు, విజయవాడ కేంద్రాలనుంచి హిందూస్థానీ కర్ణాటక సంగీత పోటీలలో పాల్గొన్నవారిలో ముగ్గురికి బహుమతులు వచ్చాయి. సమావేశం రేడియో సంగీత కార్యక్రమాల్ని మెచ్చుకున్నారు.

"బాలలకు కొత్తపాటలు" అన్న శీర్షికతో హైదరాబాదు కేంద్రంనుంచి తెలుగు, హిందీ, ఉరూ భాషల్లో ఒక కార్యక్రమం ప్రారంభించాలన్నట్టు సమావేశంలో వెల్లడయింది.

ప్రొద్దుటూరుకు పుష్పగిరి పీఠాధిపతి రాక

ప్రొద్దుటూరు, డిసెంబరు 16: శ్రీ పుష్పగిరి పీఠాధీశ్వరులు పరివారంగా సంచారంచేస్తూ 11 వ తేదీన ఈ పట్టణానికివచ్చారు.

పురప్రముఖులు పూర్ణకలశంతో ఎదురువెళ్ళి వారికి స్వాగతం చెప్పారు. శ్రీ అగస్తీశ్వరస్వామి దేవాలయంలో శ్రీ పీఠాధీశ్వరులకు, వారి పరివారానికి వసతి ఏర్పాటుచేశారు. స్వామివారి ప్రతిరోజు శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి స్ఫటికలింగమునకు పూజలుచేసి భక్తులకు తీర్థప్రసాదాలిస్తున్నారు. పీఠాధీశ్వరులు బంగారు కిరీటం ధరించి రాజలాంఛనాలతో ఆసీనులైనతరువాత పాదపూజా, శ్రీ పాదుకార్చన జరుగుతున్నాయి. 18 వ తేదీన డా॥ ఆర్. వాగరాజశర్మ "వేదధర్మముల ఆధిక్యత"నుగూర్చి, 14 వ తేదీన శ్రీ మద్భగవతం పోతనుందరశర్మ "పుష్పగిరి క్షేత్ర మహాత్మ్యం - మనంయొక్క చరిత్ర"నుగూర్చి, 15 వ తేదీన శ్రీ కొండూరి వరిసింహాచార్యులు "భారతదేశములో మతమూల ఆవశ్యకత"నుగూర్చి ఉపన్యసించారు.

గ్రామపుర హితులు, పురప్రముఖులు, గ్రామకరణాలు, హోటలు యజమానులు స్వామివారికి విందు ఏర్పాటు చేశారు. ప్రతిరోజు మరి కొంతమంది చేరి భిక్షు చేయిస్తామని ముందుకువచ్చారు.

ఈ పట్టణమునకు సుమారు 40 సంవత్సరాలక్రితం పుష్పగిరి పీఠాధీశ్వరులు వచ్చారు. ఈమధ్య కాలంలో పలుసార్లు, పదునొకటో మఠాధిపతులు అయిన పంచాదారానికి వచ్చినట్లు 3 సు పేర్కొనుచు. రెండుసంవత్సరాలక్రితంతో స్వామివారు పుష్పగిరి పీఠాధిపత్యం స్వీకరించారు. వీరు మంచి విద్వాంసులు. స్వ. వి.

ఆకాశవాణి

మంగళవారం, డిసెంబరు 23

హైదరాబాదు (ఎ)

(405.4 మీటరు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6.35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె. వా 7-15 గాత్రసంగీతం (విజయవాడనుంచి రిలే) 7 45 సంగీత శిక్షణ 8 ఆం. వా 8-15 హిం. వా 8-30 హిందూస్థానీ సంగీతపాఠం.

మ॥ 12-30 వివిధ 1 హిందూస్థానీ గాత్రసంగీతం 1-30 వివిధ 1-50 తె. వా 2 పొరంగి 2-10 ఉ. వా 2-20 పొరంగి 2-30 వాతావరణ సూచన.

సా॥ 6 సాయిత్ర ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా 6-15 కన్నడ కార్యక్రమం 7 తె. వా 7-15 మరాఠీలో కార్యక్రమం 7-30 ఉరూ ప్రసంగం 7-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-45 సంగీతోత్సవం (మద్రాసునుంచి రిలే) 9 ఆం. వా 9-15ఉ. వా 9-30 ఉర్దూపాటిక 10 హిందూస్థానీ గాత్రసంగీతం 10-30 వివిధ 11 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ బి)

(42.02. మీటరు)

ఉ॥ 6-30 ఎ వలె 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 గాత్రసంగీతం విజయవాడనుంచి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీతపాఠం.

(80-86 మీటర్లు.)

మ॥ 12.30 పి. ఎస్. లక్ష్మి 1 ఎ వలె 1-30 వాద్యగోష్ఠి 1-50 తె. వా. 2 పి. ఎస్. లీల 2-20 ఎ వలె 2-30 వాతావరణ సూచన.

(60.14 మీటరు.)

సా॥ 6 ఎ వలె 6.15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 లలిత సంగీత 7.45 ఎ వలె 9 ఆం. వా. 9-15 సాహిత్యసందిని (విజయవాడనుంచి రిలే) 9-30 సంగీతోత్సవం (మద్రాసునుంచి రిలే) 11 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటరు)

ఉ॥ 6.30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 గాత్రసంగీతం 7-45 సంగీతశిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా.

మ॥ 1 లలితసంగీతం 1-30 డి. ఆమేల్ : వేణువు 1-40 హిం. వా. 1-50 తె. వా. 2 ప్రసారసమాప్తి. 3 భక్తిరంజని : సంగీతరూపకం 3-45 వీణ. 4.15 వాతావరణసూచన.

సా॥ 6 సాయిత్ర ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీతోత్సవం (మద్రాసునుంచి రిలే) 9 ఆం. వా 9-15ఉ. వా 9-30 ఉర్దూపాటిక 10 హిందూస్థానీ గాత్రసంగీతం 10-30 వివిధ 11 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు-(బి)

(211.8, 41.32 మీటరు)

ఉ॥ 7 తె. వా. 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎ వలె 8 ఆం. వార్తలు.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం (తమిళం) 12-30 ప్రసార సమాప్తి 1 ఎ వలె 1-30 ఆం. వా. 1-40 గీతమంజరి 1-50 తె. వా. 2 లలిత సంగీతం.

(211.8, 60.98 మీటరు)

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతం 5-50 సాయిత్ర ప్రకటనలు 6 ఆం. వా. 6-5 ఎ వలె 6-15 సంగీతోత్సవం 7 తె. వా. 7-15 సంగీతమాల 7-30 ఎ వలె 9 ఆం. వా. 9-15 వాద్యగోష్ఠి 9-30 సంగీతోత్సవం 11 ప్రసార సమాప్తి.

ఒంగోలులో రేడియో మందిరం

ఒంగోలు, డిసెంబర్ 16: కర్ణల గుంటపాలెంలో నెలకొల్పిన పురపాలక సంఘ రేడియో మందిరాన్ని 12 వ తేదీన జిలా కలెక్టరు శ్రీ ఎం. ఎ. హాలీమ్ ప్రారంభోత్సవం జరిపారు.

సభకు శ్రీ డి రాఘవరావు అధ్యక్షత వహించారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. పి. తాతారావు యాయుడు సభికులకు స్వాగతం చెప్పారు. సబ్‌కలెక్టరు శ్రీ పి. ఎస్. కృష్ణన్ ప్రసంగించారు. పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ డి. నారాయణరావు వందన సమర్పణ చేశారు.

సభికు పూర్వం బాలభటదళం కలెక్టరుకు గౌరవ వందనం సమర్పించింది. (స్వ. వి.)

హ్యూమ్ పైపులు



రైల్వేరోడ్, కాల్వ వంతెనలకు విశేషముగా వాడబడుచున్నవి.

పొదుపు, గట్టిదనము, లాభము పొందుటకు, సులభముగా కట్టుటకు కాయి, యిటికలకంటె హ్యూమ్ పైపులనే, కాల్వ వంతెనలు కట్టుటకు వాడుచున్నారు.

తయారు చేయువారు, పనియి చేయువారు :

ది ఇండియన్ హ్యూమ్ పైప్ & కంపెనీ లి॥

ప్రధాన కార్యాలయం : కన్‌స్ట్రక్షన్ హౌస్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.

మద్రాసు బ్రాంచి : ఎడ్వర్డు ఎలియట్‌రోడ్, మద్రాసు-4. ఫోన్ : 71478.

ఆంధ్రప్రదేశ్ బ్రాంచి : పి. బి. నెం. 104. హైదరాబాద్ ఫోన్ : 2288.

నరసాపురం మునిసిపాలిటీ

సవరణ కొబడిన 1920 సం॥ము ముద్రాసు డిస్ట్రిక్టు మునిసిపాలిటీల చట్టము సెక్షను 78 ప్రకారము చేయబడిన నోటీసు.

9-12-58 తేది నల నరసాపురం మునిసిపల్ కౌన్సిలువారు నెం. 188 తీర్మానములో లైటింగ్ టేక్సు 1-4-59 వ తేదీనుండి, అర్థ పంపునకు బిల్డింగుల పైన మరియు బిల్డింగ్ చే ఆక్రమించబడిన స్థలముల పైన మరియు బిల్డింగుల కానుకొనియున్న స్థలముల పైన విధించబడవలసిన పన్ను 1% నుండి 3%కు పెంచుటకున్ను మరియు బిల్డింగులు వాటిచే ఆక్రమించబడిన స్థలములు, వాటి కానుకొనియున్న స్థలములు, వ్యవసాయ భూములు కాపటువంటి ఖాళీస్థలములపై క్యాపిటల్ విలువపై విధించబడవలసిన పన్ను 1/16% నుండి 1/8%కు పెంచుటకున్ను ప్రపోజు చేసియున్నారు.

ఈ నోటీసు ప్రచురణ చేయబడిన తేదీనుండి ఆరు వారములలో సదరు విషయముగా పెంచబడినన్న లైటింగ్ ట్యాక్సువిషయములో అక్షేపణలు ఏ మైనప్పున్ను యెడల కౌన్సిలువారిచే విచారింపబడును.

మెడ్యూలు

ఎ. ఆస్తిపన్ను : 1-4-59 తేదీనుండి విధించి వసూలుచేయు రేటు.

ఆస్తిపన్ను తరగతి:	
బిల్డింగులు, వాటిచే ఆక్రమించుకొన్న స్థలములు వాట కానుకొనియున్న స్థలములు	బిల్డింగులు వాటిచే ఆక్రమించుకొనబడిన స్థలములు, వాటి కానుకొనియున్న స్థలములు, వ్యవసాయభూములు కాపటువంటి ఖాళీ స్థలములు.
లైటింగ్ ట్యాక్సు: అర్థ పంపునకు, పంపుకు వారి విలువలో రెండు.	అర్థ పంపునకు మూలధనపు కిమ్మతుపై మూడికి 1/8 వంతు.

ముద్రాసు ప్రాథమిక విద్యాచట్టము సెక్షను 84 మరియు 85 ల ప్రకారం అన్ని తరగతుల ఆస్తిపన్నులపై సర్‌చార్జీగా రు. 12½% లకు విధించబడును.

మునిసిపల్ ఆఫీసు, నరసాపురం. 18-12-58. } (సం) పి. భావనారాయణ, కమిషనర్.

రవాణాలో మైలురాళ్లు
అర్థికముగా అభివృద్ధి పొందుతున్న మన దేశమునకు ఎక్కువ కాలము ధక్కాముక్కీలకు అగి నడిచేసే మరియు దేశములోని 3,00,000 మైళ్ల పైగానున్న మోటారు వాహనములు సడవగలిగే రహదారులు మరియు ప్రక్క మార్గముల మీద పొదుపుగా మరియు త్వరితముగా ప్రయాణము చేయగలిగే రవాణా వాహనములు అవసరము.
కాంక్రీటు రహదారుల